




నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

బుధవారం 6 ఆగస్టు 2025 పేజీలు 11


బడంగ్‌పేట్‌లో రసాభాసగా మారిన రేషన్ కార్డుల పంపిణీ

# కాంగ్రెస్, బిఆర్ఎస్ మధ్య ఘర్షణ

- గత ప్రభుత్వంలో ప్రతిపక్షాలకు సంకెళ్లు వేశారు.. మంత్రి శ్రీధర్ బాబు
- బీఆర్ఎస్ నేతలు.. పేదలకు ఇచ్చే రేషన్ కార్డుల పంపిణీని అడ్డుకునే కుట్ర...
- ప్రోటోకాల్ పాటించలేదని సబితా ఇంద్రారెడ్డి అనుచరులు ఆందోళన
- సమావేశాన్ని వదిలి వెళ్లిన సబితా,ఎమ్మెల్సీ వాణిదేవి



బాలాపూర్ మేజర్ న్యూస్(ఆగస్టు 05): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం బడంగ్ పేట్ లో తీవ్ర ఉద్రుతతో రసాభాసగా రేషన్ కార్డుల పంపిణీ జరిగింది. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మల్లాపూర్ వై ఏ ఆర్ కన్వెన్షన్ హాల్లో పేదలకు సన్నబియ్యంతో బువ్వ పెట్టే కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వ నేతలు ప్రోటోకాల్ పాటించలేదని భారత రాష్ట్ర సమితి స్థానిక శాసన సభ్యురాల అనుచరులు ఆందోళనతో స్టేజ్ దిగిన సబితా తిరిగి వెనక్కి వెళ్ళిపోతు కార్యకర్తలు ఆందోళనకు త్రీవ ఉద్రేక్తతుతో రసాభాసగా వెళ్లిపోయారు. మిగతా 2లో

# అర్హులందరికీ రేషన్ కార్డులు అందిస్తాం

రేషన్ పంపిణీ నిరంతర ప్రక్రియ 200 యూనిట్ల ఉచిత విద్యుత్ లబ్ధిదారులకు అందిస్తున్నాం : మంత్రి శ్రీధర్ బాబు



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి/మేడ్చల్, మేజర్ న్యూస్(ఆగస్టు,05):** రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు తప్పనిసరిగా అందేలా చర్యలు తీసుకుంటున్నామని, ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు తెలిపారు.

మేడ్చల్ నియోజకవర్గంలోని అత్వెల్లి గ్రామంలో గల జీఎన్ఆర్ కన్వెన్షన్ హాల్‌లో మంగళవారం రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా, శాసనమండలి సభ్యుడు, ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్. పట్నం మహేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి, ఇతర అధికారులతో కలసి పాల్గొన్నారు.

**రేషన్ పంపిణీ – పేదలకు భరోసా**

రాష్ట్రంలో ప్రజాపాలనలో పారదర్శకతకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అంకితభావంతో పని చేస్తున్నారని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. గత పాలకుల కాలంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రజలకు ఈ ప్రభుత్వం రేషన్ కార్డులు రాజకీయాలకు అతీతంగా అందిస్తోందన్నారు. ఒక్కో కార్డుపై సుమారు 6 కేజీల సన్న బియ్యం లబ్ది దారులకు అందించబడుతుందన్నారు. పాత కార్డుల్లో కొత్త సభ్యుల చేర్పు, పేర్ల తొలగింపు సహా మొత్తం 1.22 లక్షల కార్డులు పంపిణీ చేసినట్లు తెలిపారు. త్వరలోనే మరో 60 వేల కార్డులు సిద్ధం చేయనున్నట్లు వెల్లడించారు. జిల్లావ్యాప్తంగా సుమారు 2 లక్షల మంది లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు అందించబోతున్నామని చెప్పారు. మిగతా 3లో



# వాట్సాప్ వేదికగా సమస్యల రచ్చ

★ పారిశుద్ధ్యం, కరెంటు, వీధి దీపాలపై పెద్ద ఎత్తున చర్చ!



2 లో

మంచాల, మేజర్ న్యూస్ (ఆగస్టు 05) : ప్రజా సమస్యలపై స్పందించని అధికారులపై, ఉద్యమానికి వాట్సాప్, సోషల్ మీడియా వేదిక అయింది.

వికారాబాద్ జిల్లాలో

# 'ఆపరేషన్ ముస్కాన్-XI' విజయవంతం...

- 160 మంది బాల కార్మికులకు విముక్తి - జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఆగస్టు05):** బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడంలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఆపరేషన్ ముస్కాన్-XI" కార్యక్రమం జిల్లాలో విజయవంతమైందని జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి ప్రకటించారు. మిగతా 3లో

మురిగు నీటి సమస్యను

# పరిష్కరించాలి



మణికొండ, మేజర్ న్యూస్ (ఆగస్టు 5):బిఆర్ఎస్ మణికొండ క్రిస్టియన్ మైనారిటి ఉపాధ్యక్షులు బెన్ని మరియు స్థానిక నాయకులు సుదీప్ ఆద్వర్యంలో ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా మున్సిపల్ పరిధిలోని వైఎస్ఆర్ చర్చికి రావడం జరిగింది. మిగతా 2లో

విద్యార్థుల సౌకర్యార్థం ప్రభుత్వ పాఠశాలల్లో

# మరమ్మతు పనులు చేపట్టి వాడుకలోకి తీసుకురావాలి...

-జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశం -దౌల్తాబాద్ మండలంలో పర్యటించిన కలెక్టర్



**దౌల్తాబాద్, మేజర్ న్యూస్ (ఆగస్టు05):** విద్యార్థినీ విద్యార్థుల సౌకర్యార్థం ప్రభుత్వ పాఠశాలల్లో మరమ్మత్తు పనులను చేపట్టి వాడుకలోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. మంగళవారం దౌల్తాబాద్, బాలంపేట్, గోక ఫసల్ బాద్ లలో గల ప్రభుత్వ పాఠశాలు, బాలంపేట్ లో నూతనంగా నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో మండల తాసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మిగతా 3లో

# కాంగ్రెస్, బిఆర్ఎస్ మధ్య ఘర్షణ









**మొదటిపేజీ తరువాయి...** అనంతరం కాంగ్రెస్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పలువురు నేతలతో కలిసి నిరుపేదల కుటుంబానికి రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... గత ప్రభుత్వ హయాంలో ప్రతిపక్ష నేతలను ప్రభుత్వ కార్యక్రమాలకు రాకుండా హౌస్ అరెస్టులు చేసిన సంగతి మాజీ మంత్రి సబిత మరిచి పోయినట్లుందని ఎద్దేవా చేస్తూన్నా కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు. మంగళవారం దాదాపు మహేశ్వరం నియోజకవర్గంలో 12 వేల నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని మల్లాపూర్ వై ఎ ఆర్ కన్వెన్షన్ హాల్ లో ప్రారంభించారు. పలు ప్రాంతాల నుంచి వచ్చిన లబ్దిదారులకు మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, పట్నంమహేంద్రర రెడ్డి ఆధ్వర్యంలో రేషన్ కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమానికి వచ్చిన స్థానిక ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి అనుచరులు రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో గందరగోళం కాసేపు సృష్టించారు. ప్రతీగా కేఎల్ఆర్ జిందాబాద్.. సబిత గోబ్యాక్ అంటూ కాంగ్రెస్ శ్రేణులు నినాదాలు చేశారు. దీంతో బీఆర్ఎస్ నాయకులు వెనుదిరిగారు. ఎన్ని అడ్డంకులు ప్రతిపక్షాలు సృష్టించినా... పేదలకు ఇచ్చిన హామీలు, రేషన్ కార్డుల పంపిణీని ఖచ్చితంగా కొనసాగించి తీరుతామని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రజాపాలనలో పేదలకు రెండేళ్లలో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వటం సంతోషం అన్నారు. గత బీఆర్ఎస్ పాలనలో 10 ఏళ్లు ఎదురు చూసినా పేదలకు ఒక్క సంక్షేమ పథకం అందలేదని విమర్శించారు. నియోజకవర్గ అభివృద్ధిని అడ్డుకుంటే పేద ప్రజలు బీఆర్ఎస్ నాయకులపై తిరగబడే పరిస్థితి వస్తుందని లక్ష్మారెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రేషన్ కార్డుల లబ్దిదారులు, ఇందిరమ్మ కమిటీలు, జిల్లాఉన్నతాధికారులు, కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు. ★ మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు సబితా రెడ్డి మాట్లాడుతూ... గతంలో భారత రాష్ట్ర సమితి అధికారంలో ఉన్నప్పుడు ప్రోటోకాల్ పాటించిన మా పార్టీ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ భిన్నంగా వ్యవహరిస్తుందని అన్నారు. రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వచ్చిన సమావేశంలో మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డికి అవమానం జరిగిందని సబితా ఇంద్రారెడ్డి చేతిలో ఓడిపోయిన కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి కీ పెద్దపీట వేసి వేదిక మీదికి పిలవడం దురదృష్టకరమని అంటూ కార్యక్రమాన్ని బహిష్కరించి సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్సీ వాణిదేవి వెళ్లిపోయారు. అనంతరం రేషన్ కార్డుల పంపిణీ ప్రహసనంగా మారింది. స్వతహాగా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు నామ్ కే వాస్తేగా ఒకటి రెండు కార్లు పంచి వేదిక దిగి వెళ్లిపోయారు. ఒకరిపై ఒకరు పరస్పర మాటల దాడులు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### మురుగు నీటి సమస్యను

# పరిష్కరించాలి



**మొదటిపేజీ తరువాయి...** ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ హుడా కాలనీ, తానీషా నగర్‌లో కట్టిన అంబియన్స్ కోర్టు అపార్ట్‌మెంట్ వెనుక పక్కన మరియు భాగ్యలక్ష్మి కాలనీ చివరలో ఉన్న జిహెచ్ఎంసి ఓయూ కాలనీ పరిధిలోని అపార్ట్‌మెంట్‌కు సంబంధించిన డ్రైనేజి వ్యవస్థ సరిగా లేనందున డ్రైనేజి నుండి విడుదలైన కలుషితమైన అశుద్ధ జలాలలో పొంగి పోర్లుతూ చర్చి అవరణలోకి వచ్చి ఆగడం వల్ల అట్టి వాసన భరించలేకపోతున్నామని అన్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ అధికారులు ఇట్టి సమస్యను పరిష్కరించి ప్రజల ప్రాణాలను కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ బిఆర్ఎస్ అధ్యక్షులు సీతారాం దూళిపాళ, గుట్టమీది నరేందర్, బొమ్ము ఉపేందర్‌నాథ్‌రెడ్డి, అందే లక్ష్మణ్‌రావు, రూపారెడ్డి, మాల్యాద్రినాయుడు, యాలల కిరణ్, మహమ్మద్ ఆరిఫ్, భానుచందర్, సుమనళిని, బాబురావు, కందాడ ప్రవీణ్‌కుమార్, చెరుకూరి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# వాట్సాప్ వేదికగా సమస్యల రచ్చ

## ★ పారిశుద్ధ్యం, కరెంటు, వీధి దీపాలపై పెద్ద ఎత్తున చర్చ!




మంచాల, మేజర్ న్యూస్ (ఆగస్టు 05) : ప్రజా సమస్యలపై స్పందించని అధికారులపై, ఉద్యమానికి వాట్సాప్, సోషల్ మీడియా వేదిక అయింది. మంచాల గ్రామం సమస్యలతో సతమతమవుతోందని, ముఖ్యంగా పారిశుద్ధ్యం, కరెంటు సరఫరా, వీధి దీపాల సమస్యలు స్థానికులను తీవ్రంగా వేదిస్తున్నాయని, గ్రామస్థులు వాట్సాప్ వేదికగా తమ ఆగ్రహాన్ని, ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియాలో పోస్టుల పరంపర కొనసాగుతుండటంతో సంబంధిత అధికారులు ఈ సమస్యలపై ఎలా స్పందిస్తారో వేచి చూడాలి.

★ చీకటిలో గ్రామం :

ప్రతి రోజు రాత్రి అవగానే గ్రామంలో వీధి దీపాలు వెలగకపోవడంపై స్థానికులు వాట్సాప్ వేదికగా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చీకటిలో నడుస్తున్నప్పుడు భయంతో ప్రజలు వణికిపోతున్నామని వాట్సాప్ గ్రూపుల్లో స్థానికులు తమ ఆందోళనను తెలియజేస్తున్నారు. పిఏసిఎస్ బ్యాంకు నుండి హరిహర మహాక్షేత్రం గుడి వరకు వెళ్లే దారి పూర్తిగా మట్టి రోడ్డు కావడంతో, వర్షాలు పడితే గుంతల్లో నీరు నిలిచి రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోందని ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నామని ఏకరువు పెడుతున్నారు.

★ వీధి దీపాలు లేవు, ఉన్నవి కూడా సరిగ్గా బిగించరు.?

గ్రామంలో కరెంటు పోల్స్‌కు ఉన్న వీధి దీపాలు కూడా సరిగ్గా వెలగడం లేదని చర్చ జరుగుతోంది. వీధి దీపాలను కరెంటు పోల్స్‌కు స్టాండ్లు బిగించి కట్టకుండా, నేరుగా బిగించడంతో లైట్‌లోకి వర్షపు నీరు చేరి త్వరగా పాడవుతున్నాయని స్థానికులు విమర్శిస్తున్నారు. ప్రజల కనీస అవసరం అయినా వీధి దీపాల నిర్వహణ కూడా అధికారులు చేయకపోతే ఎలా అంటూ ప్రశ్నిస్తున్నారు.

★ ఇంటి పన్నులు వసూలు చేయడమేనా..?

గ్రామపంచాయతీ అధికారులు ఇంటి పన్నులు వసూలు చేయడమేనా..? పారిశుద్ధ్య పనులు, వీధి దీపాలు ఎవరు వేస్తారు. గ్రామంలో పేరుకు పోయిన చెత్తా చెదారం ఎవరు తొలగిస్తారు.. అంటూ వాట్సాప్ వేదికగా అధికారులను ప్రశ్నిస్తున్నారు. గ్రామంలో దోమల బెడద తీవ్రంగా ఉందని, దోమల మందు పిచికారి, ఫాగింగ్ చేస్తారా చేయరా..? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పారిశుద్ధ్య నిర్వహణ సరిగ్గా లేకపోవడం వల్ల దోమలు విపరీతంగా పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో సీసీ రోడ్లు , డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉన్నాయని ఈ సమస్యలపై సోషల్ మీడియాలో పోస్టులు వెల్లువెత్తుతున్నాయి. ప్రజల ప్రాథమిక అవసరాలైన మౌలిక సదుపాయాల కల్పనలో గ్రామపంచాయతీ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి.

★ అధికారులు ఎలా స్పందిస్తారో చూడాలి..?

వాట్సాప్ , ఇతర సోషల్ మీడియా వేదికల ద్వారా వెలుగులోకి వస్తున్న గ్రామ సమస్యలపై గ్రామపంచాయతీ అధికారులు దృష్టి సారించి , తక్షణమే పరిష్కరిస్తారో లేదో చూడాలి. ప్రజల నిరంతర ఫిర్యాదులు వాట్సాప్ వేదికగా జరుగుతున్న రచ్చకు గ్రామపంచాయతీ అధికారులు ఎలా ముగింపు పలుకుతారో వేచి చూడాలి.

# పింఛన్ పెంపు హామీ ఏమైంది?

## ★ పింఛన్‌లు పెంచేదాకా పోరాటం ఆగదు

## ★ వీహెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య



మంచాల, మేజర్ న్యూస్ (ఆగస్టు 05) : వృద్ధులు, వికలాంగులకు ఇచ్చే పింఛన్లు పెంచుతామని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ఏమైందని వీహెచ్‌పీఎస్ రాష్ట్ర అద్యక్షులు కాళ్ల జంగయ్య ప్రశ్నించారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన వికలాంగుల హక్కుల పోరాట సంఘం సమావేశం మండల అద్యక్షులు చీర దానయ్య అద్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా కాళ్ల జంగయ్య హాజరై మాట్లాడుతూ..కాళ్లు, చేతులు లేనోళ్ల పింఛన్ డబ్బులు ఎగొట్టడం రేవంత్ సర్కార్‌కు భావ్యం కాదన్నారు. ప్రభుత్వం దివ్యాంగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఉన్న పింఛన్‌లు పెంచకుండా, కొత్త పింఛన్లు ఇవ్వకుండా 18వేల కోట్ల బడ్జెట్ పక్కదారి పట్టిస్తున్నారని ఆరోపించారు. నిస్సహాయ స్థితిలో చేయూత పింఛన్‌పై ఆధారపడి జీవిస్తున్న వారికి అన్యాయం చేయొద్దన్నారు. వికలాంగులకు రూ.6వేలు, వృద్దులు, వితంతువులు, ఒంటరి మహిళలు రూ. 4వేలు పింఛన్లు పెంచుతామని హామీ ఇచ్చి 20 నెలలు గడుస్తున్న ఇప్పటి వరకు ఎందుకు పెంచలేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పింఛన్ దారుల బాధ అటు ప్రభుత్వానికి, ఇటు ప్రతిపక్షాలకు కనిపించడం లేదని ఆరోపించారు. ప్రభుత్వం దగా చేస్తుంటే రాజకీయ పార్టీలు ఎందుకు మౌనం వహిస్తున్నాయని ప్రశ్నించారు. పింఛన్ దారుల పక్షాన ఇప్పటి వరకు కేవలం మందకృష్ణ మాదిగ ఒక్కరే పోరాడుతున్నారని గుర్తుచేశారు. పింఛన్‌దారులకు ఇచ్చిన హామీల సాధన కోసం ఈ నెల 13న హైదరాబాద్‌లో వికలాంగుల గర్జన సభను నిర్వహిస్తున్నట్లు, ఈ సభకు వికలాంగులు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అద్యక్షుడు పల్లాటి సుదాకర్ మాదిగ, వీహెచ్‌పీఎస్ రాష్ట్ర ఉపాద్యక్షులు నాగార్జున శ్రీనివాస్ చారి, జిల్లా అద్యక్షులు యాచారం జంగయ్య, జిల్లా ఉపాద్యక్షులు దంచుక అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ రేషన్ కార్డులు అందిస్తాం



కార్యక్రమంలో మాట్లాడుతున్న చీఫ్ విఫ్ పట్నం మహేందర్ రెడ్డి

**ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్ - సంక్షేమానికి నిదర్శనం**

రేషన్ కార్డుతోపాటు ఆరోగ్యశ్రీ సేవలు కూడా అ వ ం ల వ ు తా య ం ని పేర్కొన్నారు. ఇకపై డీలర్లు సన్న బియ్యం సరఫరాలో ఎా ం ఎా ట్ల క ం తా వ ు ం డ క ా డ ద ని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ 6 గ్యారెంటీలను అమలు చేస్తూ అన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ని ష ్ప క ్ష పా త ం గా చేపడుతున్నామని చెప్పారు. ఇప్పటివరకు 3.75 లక్షల మంది లబ్ధిదారులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించేందుకు రూ.200 కోట్ల మేర ఖర్చు చేసినట్లు తెలిపారు. అలాగే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ప్రతి జిల్లాలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ హాస్టళ్ల నిర్మాణం, హైదరాబాద్‌కు గోదావరి జలాల తరలింపు వంటి కార్యక్రమాలు వివరించారు.

**ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ పారదర్శకంగా...**

ప్రతి నియోజకవర్గంలో అర్హులైన ప్రతి కుటుంబానికి 3500 ఇళ్ల చొప్పున ఇండ్లను మంజూరు చేస్తున్నట్లు వెల్లడించారు. ఎవరైనా అర్హులై రేషన్ కార్డు రాకపోతే మీ సేవ కేంద్రం ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమాన్ని అన్ని వర్గాల పేదలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

**రైతులకు భరోసా - మహిళలకు అభివృద్ధి అవకాశాలు**

ఈ కార్యక్రమంలో చీఫ్ విప్ డాక్టర్. పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, మహిళల ఆర్థిక స్వావలంబన కోసం వడ్డీలేని రుణాలు, రైతులకు రైతు భరోసా, రుణమాఫీ, గ్యాస్ పథకం, ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో పారదర్శకత గురించి వివరించారు.



పాల్గొన్న లబ్ధిదారులు..

**అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు.**

జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి మాట్లాడుతూ, జిల్లాలో అధిక సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయని, అర్హులైన వారికి రేషన్ కార్డులు జారీ చేసినట్లు తెలిపారు. జిల్లాలో 618 రేషన్ షాపుల ద్వారా ప్రతి నెల సుమారు 15 వేల మెట్రిక్ టన్నుల సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని వివరించారు. మేలు బియ్యం విదేశాలకు ఎగుమతి చేయడం గర్వకారణమని, ధాన్యం కొనుగోలు బాధ్యత ఐకెపి మహిళా సంఘాలకు అప్పగించడం వల్ల ఆర్థిక లాభం పొందుతున్నారని వివరించారు.

**కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ**

ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు, చీఫ్ విప్ మహేందర్ రెడ్డి, కలెక్టర్ మను చౌదరి సుమారు కోటి రూపాయల విలువైన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ డి.విజయేందర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్, గంధ్రాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి,మేడ్చల్ కాంగ్రెస్ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి,ఆర్టీయే మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి, కీసర ఆర్డీవో కంచర్ల వెంకట ఉపేందర్ రెడ్డి, సివిల్ సప్లై అధికారి శ్రీనివాస్ రెడ్డి, శామీర్‌పేట్ తహసీల్దార్ యాదగిరి రెడ్డి,మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ శ్రేణులు,ఇతర శాఖల అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సౌకర్యార్థం ప్రభుత్వ పాఠశాలల్లో మరమ్మత్తు పనులు చేపట్టి వాడుకలోకి తీసుకురావాలి...





దౌల్తాబాద్ కేజీబీవీ పాఠశాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్.పాఠశాలల్లో మరమ్మత్తు పనులు నాణ్యవంతంగా ఉండాలని, టాయిలెట్లు, పాఠశాల గదులకు తలుపులు, కిటికీలు అమర్చే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. బాల బాలికలకు అనుగుణంగా టాయిలెట్ల ఏర్పాట్లను చేసుకొని పరిశుభ్రంగా ఉండే విధంగా చూసుకోవాలన్నారు. స్కావెంజర్ల సిబ్బంది వివరాలతో పాటు నెలవారి జీతాల చెల్లింపులపై కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పాఠశాల పరిసరాల్లో పారిశుధ్యంతో పాటు పరిసరాలు ఆహ్లాదకరంగా ఉండేవిధంగా మొక్కలు నాటాలని కలెక్టర్ అధికారులు సూచించారు. బాలంపేటలోని కేజీబీవీ పాఠశాలలో చేపట్టే పనులతో పాటుగా పడకగదుల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని అదేవిధంగా ప్రహరీ చుట్టుగా బ్లూ షీట్లను అమర్చాలని కలెక్టర్ సూచించారు. కోకా పసల్ బాద్ ఉన్నత పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణం కోసం అంచనాలను రూపొందించి సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. నూతనంగా నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అనుసంధాన రోడ్డును ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు.

అనంతరం దౌల్తాబాద్ తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన క్రమంలో రెవెన్యూ సదస్సుల్లో వచ్చే దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి వారంలోపు సమస్యలను పరిష్కార దిశగా అధికారులు పనిచేయాలన్నారు. పర్యటనలో భాగంగా హాజరు పట్టికలను పరిశీలించి సకాలంలో పాఠశాలకు హాజరుకావాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ ఆకస్మిక తనిఖీల్లో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, డిఇఓ రేణుకాదేవి, ఎంఈఓ వెంకటస్వామి, పంచాయతీరాజ్ ఏఈ నాగేంద్ర లతో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కాల్వ మరమ్మతుకు చర్యలు తీసుకోవాలి

కొడంగల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 5): కొడంగల్ పట్టణ శివారులోని కట్టు కాల్వ మరమ్మతుకు అధికారులు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ రెండో వార్డు తాజా, మాజీ కౌన్సిలర్ మధుసూదన్‌యాదవ్ డిమాండ్ చేశారు. మంగళవారం రైతులు బండి గోపాల్, పాశం వెంకటయ్య, బాలయ్య, శివ, పాశం వెంకటప్ప, రాములు, పాశం వెంకటప్ప, రాములు తదితరులతో కలిసి కట్టు కాల్వను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ కట్టు కాల్వపై నుంచి బైపాస్ రోడ్డు వేయడంతో పూడుకు పోతుందన్నారు. ఉడిమేశ్వరం, ఎరన్‌పల్లి గ్రామ శివారు నుంచి వచ్చే వరద నీరు పెద్ద చెరువులోకి చేరడం లేదన్నారు. దీంతో పెద్ద చెరువు కింద ఉన్న దాదాపు 600 ఎకరాలు సాగు చేసుకుంటున్న రైతులకు అన్యాయం జరుగుతుందన్నారు. అదే విధంగా చెరువులో నీరు చేరకపోతే ముదిరాజ్‌లు చేప పిల్లలు వదిలేందుకు అవకాశం ఉండదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, సంబంధిత అధికారులు స్పందించి కట్టు కాల్వ పక్క నుంచి బైపాస్ రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలన్నారు.

కాల్వ పక్క నుంచి
బైపాస్ రోడ్డు నిర్మాణం చేపట్టాలి



## వికారాబాద్ జిల్లాలో

# 'ఆపరేషన్ ముస్కాన్-XI' విజయవంతం...

మొదటిపేజీ తరువాయి...

జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు AHTU టీం ఇంచార్జ్ ఇన్స్పెక్టర్, Sk. అన్వర్ పాషా ఆధ్వర్యంలో సబ్ డివిజన్‌ల వారీగా 3 టీంలను ఏర్పాటు చేయడం జరిగింది అని,జూలై 1 నుండి జూలై 31 వరకు నిర్వహించిన ఈ ప్రత్యేక కార్యక్రమం ద్వారా జిల్లాలో మొత్తం 160 మంది బాలలను రక్షించామని ఆయన తెలిపారు. రక్షించబడిన వారిలో 145 మంది బాలురు, 15 మంది బాలికలు ఉన్నారు. మన రాష్ట్రానికి చెందిన 119 మందిని (106 బాలురు, 13 బాలికలు), ఇతర రాష్ట్రాలకు సంబంధించిన 41 మంది (39 బాలురు, 2 బాలికలు) ని రక్షించడం జరిగింది.ఇందులో భాగంగా 20 ఎఫ్ఐఆర్‌లు మరియు 65 -XI' లు నమోదు చేయడం జరిగింది అని జిల్లా ఎస్పీ గారు తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ కె. నారాయణ రెడ్డి మాట్లాడుతూ...., బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలని కోరారు. ఎవరైనా బాలలను పనిలో పెట్టుకున్నట్లు తెలిస్తే, వెంటనే డయల్ 100కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు.సబ్ డివిజన్‌ల వారీగా వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి 'ఆపరేషన్ ముస్కాన్-XI' కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రత్యేక బృందాల సభ్యులను, ఇతర అధికారులను ఎస్పీ అభినందించారు.

# బావిలో దూకిన భార్య...!

**- కాపాడబోయి ప్రాణాలు కోల్పోయిన భర్త, మరదలు**





**మోమిన్ పేట్, మేజర్ న్యూస్ (ఆగస్టు 05):** బావిలో దూకిన భార్యను కాపాడబోయి భర్త, మరదలు మృతి చెందిన సంఘటన వికారాబాద్ జిల్లా, మోమిన్పేట మండలంలోని చీమలదరి గ్రామంలో చోటుచేసుకుంది. మోమిన్పేట ఎస్ఐ అరవింద్ కుమార్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మహబూబ్నగర్ జిల్లాలోని పెద్ద కొత్తపల్లి గ్రామానికి చెందిన గంగోళ్ల మైసయ్య (60), భార్య అలివేలు, అలివేలు చెల్లెలు బొల్లి నాగమ్మ(50)లు జీవనోపాధి కోసం మోమిన్పేట మండలంలోని చీమల్దరి గ్రామ శివారులోని పూజ వెంచర్లో గుడిసెలు వేసుకుని కూలీ పని చేస్తూ జీవిస్తున్నారు. అలివేలు తన కుమారునికి 500 రూపాయలను ఫోన్ పే ద్వారా పంపింది. ఈ విషయమై భార్య భర్తలు అలివేలు, మైసయ్యల మధ్య వాగ్వివాదం జరిగింది. తీవ్ర మనస్థాపానికి గురైన భార్య అలివేలు తన కుమారుడినికి ఫోన్ చేసి తాను బావిలో దూకి చనిపోతానని చెప్పి సోమవారం సాయంత్రం 6 గంటల ప్రాంతంలో వెళ్లింది. ఈ విషయం కుమారుడు తన చిన్నమ్మ నాగమ్మకు ఫోన్ చేసి చెప్పాడు. దీంతో బావి వద్దకు వెళ్లి అలివేలును కాపాడడానికి మైసయ్య, నాగమ్మలు బావిలోకి దూకారు. అదే వెంచర్లో పని చేస్తున్న బాలుడు బావిలో కర్ర వేయడంతో అలివేలు కర్ర సహాయంతో బయటికి వచ్చింది. కాగా భర్త మైసయ్య, అలివేలు చెల్లెలు నాగమ్మలు మాత్రం బావిలో మునిగి చనిపోయారు. మైసయ్య భార్య గంగోళ్ల అలివేలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అరవింద్ తెలిపారు.

**PASSPORT LOST**

**I, BANKA RAVI KUMAR**
S/o. Banka Mallaiah, R/o. H.No. 1-66, Veerapur, Chowdapur, Kulkacharla, Vikarabad Dist., T.G. I have Lost my Original Passport bearing No. T6123758 while shifting my room in Shankarpally. If anybody found please Contact. Cell: 9010924356

# సూర్య పత్రిక కథనానికి అధికారుల స్పందన

- ఆర్.ఎం.పి. ఆసుపత్రులను తనిఖీ చేసిన శంకర్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్
- సూర్య పత్రికలో వచ్చిన కథనాలు నిజం
- ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా ఆర్ఎంపీ డాక్టర్ల వైద్యం
- డిఎంహెచ్‌వో, డిప్యూటీ డిఎంహెచ్‌వో ఆదేశాల మేరకే తనిఖీలు
- ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రేవతి









శంకర్పల్లి మేజర్ న్యూస్ (ఆగస్టు 5) గత నెల జూలై 26న సూర్య దినపత్రికలో ఆర్.ఎం.పి డాక్టర్లపై వచ్చిన కథనానికి వైద్య అధికారులు స్పందించారు. మంగళవారం రోజున రంగారెడ్డి డిఎం హెచ్వో, డిప్యూటీ డిఎంహెచ్వో ఆదేశాల మేరకు శంకరపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ రేవతి రెడ్డి, శంకర్పల్లి పట్టణ కేంద్రంలోని ఆర్ఎంపి ఆసుపత్రులను తనిఖీ చేశారు. మెడికల్ ఆఫీసర్ రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఆర్.ఎం.పి వైద్యులు కేవలం ప్రథమ చికిత్సలు మాత్రమే చేయాలని, దానికి విరుద్ధంగా శంకర్పల్లిలోని కొన్ని ఆర్ఎంపి, బి ఎ ఎం ఎస్ వైద్యులు చిన్న చిన్న షటర్లలో ఆసుపత్రులు ఏర్పాటు చేసి, ప్రభుత్వ నియమ నిబంధనలను విరుద్ధంగా బెడ్లు వేసి ఒక ఎంబిబిఎస్ వైద్యుడు చేసే పద్ధతిలో చికిత్సలు చేయడం చట్ట విరుద్ధమని అన్నారు. శంకర్పల్లిలో తాను తనిఖీలు నిర్వహించినప్పుడు ఆర్ఎంపి ఆసుపత్రిలో, అక్కడి వైద్యులు ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా చికిత్సలు నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ విషయం జిల్లా వైద్యాధికారులకు సమాచారం ఇస్తామని తెలిపారు. చట్ట విరుద్ధంగా ఎవరైనా సరే అర్హతలు లేకుండా వైద్యం చేయడం జరిగితే వారిపై సంబంధిత అధికారుల చర్యలు ఉంటాయని అన్నారు.

ఆర్.ఎం.పి డాక్టర్లకు వైద్యాధికారుల అండదండలు......

అన్ని తెలిసినా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న వైనం.......

అధికారుల అండదండలు దేనికోసం......?

శంకర్పల్లి మండలం మరియు పట్టణ కేంద్రాలలో ఆర్ఎంపీ వైద్యులు తమ అర్హతకు విరుద్ధంగా వైద్యం చేస్తున్న ఉన్నత వైద్యాధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు. అన్నీ తెలిసిన తమకేమీ తెలియనట్లు ఆర్.ఎం.పి డాక్టర్లకు అండదండలు అందిస్తున్నారు. గతంలో పత్రికలలో వచ్చిన వార్తలకు తూతూ మంత్రంగా రెండు రోజులు అధికారులు హడావిడి చేస్తూ, వారి వద్ద నుండి మామూళ్లు అందగానే మళ్లీ వారికి ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. కొన్ని గ్రామాలలో వారికి అర్హతలు లేకున్నా రోగులకు ఎక్కువ డోసులు ఇస్తూ, ఆర్ఎంపీలు రోగుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న, వైద్యాధికారులు మాత్రం ఎందుకు పట్టించుకోవడంలేదని పలువురు అభిప్రాయపడుతున్నారు. గతంలో ఎన్నోసార్లు అధికారులు తనిఖీలు నిర్వహించిన, తిరిగి ఆర్ఎంపీలు మాత్రం తమ ఇష్టానుసారంగా ఎక్కడపడితే అక్కడ షట్టర్లలో ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా మెడికల్ షాపులు ఏర్పాటు చేసుకొని, ప్రజల వద్ద నుండి వచ్చిన కాడికి దండుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా వైద్యం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## ఖూబా కాలనీ నాలా పనులను పరిశీలించిన ఎమ్మెల్సీ మీర్జా బేగ్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఆగస్టు 05):జల్ పల్లి మున్సిపాలిటీ ఖూబా కాలనీలో 2కోట్ల హెచ్ఎండిఏ నిధులతో జరుగుతున్న డ్రైన్ నాలా పనులను మంగళవారం ఎంఐఎం ఎమ్మెల్సీ మిర్జా రహమత్ బేగ్, జల్ పల్లి మున్సిపల్ కమిషనర్ వెంకట్రామ్, జల్ పల్లి మున్సిపల్ మాజీ చైర్మన్ అబ్దుల్లా సాది, ఎంఐఎం నాయకులతో కలిసి పరిశీలించారు. ఖూబా కాలనీ డ్రైన్ నాలా పనుల కోసం ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ హెచ్ఎండిఏ కింద 2కోట్లు నిధులు మంజూరు చేయించారన్నారు. అందులో భాగంగా కోటి రూపాయల పనులు పూర్తయ్యాయని, మిగతా పనులు కూడా త్వరలోనే పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు హసన్ గాలిబ్, మాజీ కౌన్సిలర్ యహియ, డిఈ ఇస్రాత్ ఆయేషా, మున్సిపల్ మేనేజర్, మాజీ కౌన్సిలర్లు, ఎంఐఎం నాయకులు పాల్గొన్నారు.

## పద్మా రంలో పేసియల్ రికగ్నిషన్ ద్వారా పెన్షన్లను పంపిణీ కార్యక్రమంను ఎంపీడీఓ తనిఖీ

జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( ఆగస్టు:4): మండల పరిధిలోని పద్మా రం లో సోమవారం నాడు వృదప్య పెన్షన్లు పంపిణీ కార్యక్రమం ను ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ ఆకస్మిక తనిఖీ. చేశారని ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. పింఛన్ తీసుకొన్న లబ్ధిదారుల తో మాట్లాడుతూ మంచిగా మీకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా మీకూ పింఛన్లు ఇస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపి ఓ హన్మంతు రెడ్డి, బి పి ఎం స్నేహ, పంచాయతీ కార్యదర్శి ఎం. డీ. పసియోద్దిన్, గ్రామ పెద్దలు అశోక్, రఘు రాములు గౌడ్, పింఛన్ల లబ్ధి దారులు పాల్గొన్నారు.



## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలి



కందుకూరు,మేజర్‌న్యూస్( ఆగస్టు 05): సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని మండల గౌడ సంఘం అధ్యక్షులు ఆనేగౌని పాండుగౌడ్ పిలుపునిచ్చారు. సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని పురస్కరించుకుని డాక్టర్ వట్టికూటి రామారావు అధ్యక్షతన ఈ నెల 10 రవింద్రభారతి జరిగే ఉత్సవాలలో భాగంగా మంగళవారం మండల గౌడ సంఘం సభ్యులు గోడపత్రికను విడుదల చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ...మాజీ మండలి చైర్మన్ కనకమామిడి స్వామిగౌడ్, రాష్ట్ర నలుమూలల నుండి గౌడ సంఘం నాయకులు తరలివస్తున్నందున మండలం నుండి పెద్ద ఎత్తున గౌడన్నలు తరలివెళ్ళాలని సూచించారు. కార్యక్రమంలోరమేష్‌గౌడ్, దేవేందర్ గౌడ్, యుగేందర్ గౌడ్,సౌడపు శేఖర్ గౌడ్, బాల్‌రాజ్ గౌడ్,శ్రీరాములు గౌడ్, రవీందర్ గౌడ్,వెంకటేష్ గౌడ్,సురేష్ గౌడ్, తిరుపతిగౌడ్,కృష్ణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానం : సీడీపీవో శాంతిశ్రీ



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఆగస్టు 05):తల్లి పాలు బిడ్డకు అమృతంతో సమానమని సీడీపీవో శాంతి శ్రీ అన్నారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాలలో భాగంగా మంగళవారం మండలంలోని కందుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ... తల్లిపాలు బిడ్డకు సరైన పోషకాహారాన్ని అందిస్తుందని, చనుపాలల్లో విటమిన్లు,మాంస కృతులు,కొవ్వులు మిశ్రమం ఉంటుందని తెలిపారు. తల్లిపాలు బిడ్డ జీర్ణ వ్యవస్థకు ఎలాంటి సౌకర్యాన్ని కలిగించవని మొదటి ఆరు నెలలు ఎలాంటి ఫార్ములా లేకుండా ప్రత్యేకంగా తల్లిపాలు తాగే పిల్లలకు చెవి ఇన్ఫెక్షన్లు,శ్వాసకోశ వ్యాధులు వచ్చే అవకాశం చాల తక్కువగా ఉంటాయన్నారు. బాల్యంలో తల్లిపాలు తాగిన పిల్లలకు ఐక్యూ స్థాయి ఎక్కువగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ మెడికల్ అధికారి సుల్తానా, డాక్టర్ అఖిల, సూపర్‌వైజర్ ఇందిర, అంగన్వాడీ టీచర్లు యశోద, రేణుక, సుమతి, సౌభాగ్య, సరస్వతి, దీపా, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి

### -పారెస్ట్ రెంజ్ అధికారి లక్ష్మణ్



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 5) ః మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని ఫారెస్ట్ రెంజ్ అధికారి లక్ష్మణ్ అన్నారు. కౌన్సిల్ ఫర్ రెవల్యూషన్, పర్యావరణ సంస్థ సంయుక్తంగా నిర్మిస్తున్న యంగ్ ఎర్త్ లీడర్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం చేవెళ్ల ఆదర్శ పాఠశాలలో రిటైర్డ్ డిప్యూటి రెంజ్ అధికారి మహ్మద్ రఫీ మోహిద్దీన్ ఆధ్వర్యంలో 20రకాల ఔషద మొక్కలతో తోట ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా పారెస్ట్ రెంజ్ అధికారి లక్ష్మణ్ మాట్లాడుతూ....పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటాలని సూచించారు. కౌన్సిల్ ఫర్ రెవల్యూషన్, పర్యావరణ సంస్థ గత 15ఏళ్లుగా పర్యావరణ పరిరక్షణ కోసం నిర్వహిస్తున్న కార్యక్రమాలు అభినందనీయమన్నారు. పాఠశాలలోని లక్ష్మి, తేజ, ఆలియా, బింధు, న్యాన్సీ, సమాఫలక్, మనస్విక విద్యార్థులను ఎర్త్ లీడర్స్‌గా ఎంచుకుని చిన్న వయస్సు నుండే పర్యావరణ పరిరక్షణ కోసం అవగాహన కార్యక్రమాలు చేస్తూ పుడమి నాయకులుగా ముందుండి నడిపించాలన్నారు. అనంతరం మోడల్ స్కూల్ విద్యార్థులను డీర్ పార్కు సందర్శనకు అహ్వానించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ చిన్నాపురెడ్డి, ఉపాధ్యాయులు మహేశ్వర్‌రావు, ఆంజనేయులు, యంగ్ ఎర్త్ లీడర్ ప్రొగ్రామ్ జిల్లా కోఆర్డినేటర్ రజినికాంత్, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# అభివృద్ధి పేరుతో రెచ్చిపోతున్న మట్టి మాఫియా

- యథేచ్ఛగా అక్రమ మట్టి దందా..తవ్వుకున్నోడికి తవ్వుకున్నంత!
- ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్న దళారులు
- మాముళ్ల మత్తులో జోగుతున్న అధికారులు..
- కనుమరుగవుతున్న డౌలాపూర్ ఎర్ర మట్టి గుట్టలు



**యాలాల మేజర్ న్యూస్ :(ఆగస్టు 05)** మట్టి తవ్వకాలకు అనుమతులు లేకున్నా ప్రభుత్వ భూమిలో చెరబడుతున్నారు.దళారులు ఇష్టానుసారంగా తవ్వేస్తున్నారు.మైన్స్,రెవెన్యూ అధికారులు చూసీచూడనట్లుగా వ్యహరిస్తుండటంతో అడ్డూ అదుపు లేకుండా మట్టి రవాణా సాగిస్తున్నారు. ప్రభుత్వానికి రూపాయి తెల్లించకుండానే వేల రూపాయల మట్టిని మార్కెట్లో అమ్ముతూ దళారులు సొమ్ము చేసుకుంటున్నారు.ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్న దళారులు అధికారులకు కాసుల వర్షం కురిపిస్తు అక్రమ దందా యదేచ్ఛగా సాగిస్తున్నారు. మట్టి అక్రమంగా అడ్డగోలుగా మట్టిని అమ్ముకుంటూ కొట్లాది రూపాయలను సొమ్ము చేసుకుంటున్నారు. రెవెన్యూ, మైనింగ్ అధికారుల అండదండలు ఉండటంతో రెచ్చిపోతున్న మట్టి మాఫియా ఖాకీలను సైతం లెక్కచేయకుండా దందా సాగిస్తున్నారు. అధికారుల కనుసన్నల్లో సాగుతున్న దందా కావడంతో మట్టి రవాణా జరుగుతుందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.అధికారులను తమ గుప్పిట్లో పెట్టుకుని దందా సాగిస్తున్నారనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.అధికారులు శాఖల మద్య సమన్వయ లోపాన్ని ఆసరా చేసుకున్న మట్టి మాఫియా ఆ రెండు శాఖల అధికారులకు కాసుల వర్షం కురిపిస్తున్న దళారులు ప్రభుత్వానికి రూపాయి చెల్లించకుండా ఖజానాకు గండి కొడుతున్నారు. అయితే పాలకుల పర్యవేక్షణ లోపించడంతో అధికారులు అడిగే వారు ఎవరు అన్నట్లుగా ఎర్ర మట్టి గుట్టలను తోడేస్తు సొమ్ము చేసుకుంటున్నారు. ఓ వైపు ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్న మట్టి మాఫియా గుట్టల డౌలాపూర్ ప్రాంతంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ పేరుతో నేషనల్ హైవే పేరుతో మట్టిని ఇష్టానుసారంగా తోడేస్తున్నారు.ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకున్న పాపాన పోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అధికారులు మామూళ్ల మత్తులో తూలుతూ పట్టించుకోకపోవడంతో మట్టి మాఫియా పగలూ రాత్రి తేడా లేకుండా భారీ యంత్రాలతో మట్టిని తరలిస్తూ సొమ్ముచేసుకుంటు న్నారు. అధికార పార్టీ నాయకుల అండదండలతో, ఎలాంటి అనుమతులు లేకుండానే ఈ అక్రమ దందా కొనసాగుతోందని సమాచారం. గుట్టలు, పొలాలు అని తేడా లేకుండా మట్టిని తవ్వి, అక్రమం గా తరలిస్తున్నారని తెలుస్తోంది.దీనివల్ల పర్యావరణానికి, భూమికి తీవ్ర నష్టం వాటిల్లుతోంది. స్థానికులు ఈ విషయంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు, సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి,మట్టి మాఫియా ఆగడాలను అరికట్టాలని కోరుతున్నారు. కొడంగల్,అభివృద్ధి గురుకుల పాఠశాలలు,నేషనల్ హైవే రోడ్డు పేరిట మట్టి అవసరం అని దళారులు ఎలాంటి అనుమతులు లేకుండా కమర్షియల్ అవసరాలకు మార్కెట్లో విక్రయిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్మారు. అక్రమార్కులు మట్టిని ఇష్టానుసారంగా తోడటంతో గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వెంటనే మట్టి అక్రమ తవ్వకాలని నిలిపివేసి సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.





## ఉచిత వైద్య శిభిరం

**పెద్దెముల్, మేజర్న్యూస్ (ఆగస్టు 05)**ః
తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి జన్మదినం సందర్బంగా ఎల్ఎన్ఆర్ యువసేన ఆధ్వర్యంలో ఎంఎన్ఆర్ ఆసుపత్రి సౌజన్యంతో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిభిరాన్ని టిపిసిసి ప్రధాన కార్యదర్శి ధారసింగ్ నాయక్ ప్రారంభించారు తదుపరి ఎమ్మెల్యే జన్మదినన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు. ఎల్ఎన్ఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## వికారాబాద్ జిల్లా పోలీస్ శాఖ ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుంది

### జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి వెల్లడి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఆగస్టు 05):** వికారాబాద్ జిల్లా పోలీస్ శాఖ ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని జిల్లా ఎస్పీ కే. నారాయణరెడ్డి తెలిపారు. కొన్ని వార్తా పత్రికలలో ప్రచారమైనట్లు, వికారాబాద్ జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డిని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఆర్. మహిపాల్ మరియు ప్రజాసంఘాల నాయకులు ఎస్సీ/ఎస్టీ కేసుల పరిష్కా రంపై చర్చించేందుకు కలవడానికి వచ్చినప్పుడు, వారిని కార్యాలయం నుండి వెళ్లిపోవాలని దురుసుగా మాట్లాడారని ప్రచారమవు తున్న వార్తల్లో ఎలాంటి వాస్తవం లేదన్నారు.ఈ ఆరోపణలను జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి ఖండిస్తూ, ఇలా జరగలేదని స్పష్టంగా తెలిపారు. వాస్తవానికి, ఎస్సీ/ఎస్టీ కేసుల పట్ల వికారాబాద్ జిల్లా పోలీసులు అత్యంత ప్రాధాన్యతతో స్పందిస్తూ, చట్టబద్ధంగా అన్ని చర్యలు తీసుకుంటున్నారనీ తెలిపారు. ఈ కేసుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నామని చేస్తున్న ఆరోపణలు నిరాధారమైనవే కాకుండా, ప్రజలను అపోహకు గురిచేసేలా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.వారు ఇచ్చిన ఫిర్యాదులను జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి స్పందించి, సంబంధిత అధికారులకు తగు చర్యల గురించి ఆదేశించడం జరిగింది. వికారాబాద్ జిల్లా పోలీస్ శాఖ ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుంది. పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారునికి గౌరవం ఇవ్వడం, వారి సమస్యలు శ్రద్ధగా వినడం పోలీస్ డిపార్ట్మెంట్ యొక్క ప్రథమ కర్తవ్యం. కావున భాదితులు ఎవరైనా సరే



పోలీస్ అధికారులకు నేరుగా సంప్రదించవచ్చు. మీడియా సంస్థలు, ప్రజలు అసత్యమైన ప్రచారాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, పోలీసులపై నమ్మకంతో భాదితులు తమ సమస్యలను నేరుగా తెలియజేయాలని ఆయన కోరారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రారావుకు స్వాగతం పలికిన బిజెపి శ్రేణులు...



బిజెపి అధ్యక్షులు రామచంద్రరావుతో బిజెపి నాయకులు

**శామీర్ పేట,మేజర్ న్యూస్, (ఆగస్టు 05):**హైదరాబాదు నుండి కరీంనగర్ కు వెళ్తున్న రాష్ట్ర బిజెపి అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు ను మంగళవారం మేడ్చల్ నియోజకవర్గ బిజెపి నాయకులు మార్గమధ్యంలో అలియాబాద్ పురపాలక సంఘం మురారిపల్లిలో మర్యాద పూర్వకంగా కలిసి, అల్పాహారం చేశారు. ఈ సందర్భంగా రానున్న మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ విజయం కోసం కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో మేడ్చల్ బిజెపి అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్, మాజీ జిల్లా అధ్యక్షుడు విక్రం రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు ఏనుగు సుదర్శన్ రెడ్డి, అమరం మోహన్ రెడ్డి, తిరుమలరెడ్డి, వంగరి హృదయ్ కుమార్, ఫిలిం బోర్డ్ మెంబర్ హైమావతి రెడ్డి, శామీర్ పేట మండల బిజెపి అధ్యక్షులు కొరివి కృష్ణ, మాజీ అధ్యక్షులు కైరా యాదగిరి, ఇరుడి అశోక్ కుమార్, సుంకి భాస్కర్, శ్రీకాంత్ రెడ్డి వరప్రసాద్ రెడ్డి శ్రీనివాస్ ప్రసాద్ రెడ్డి బోయిని శివ తదితరులు పాల్గొన్నారు.

## మాల మహానాడు ఆద్వర్యంలో పెద్దెముల్ ఎస్ఐ వేణుకుమార్కు సన్మానం



**పెద్దెముల్, మేజర్న్యూస్(ఆగస్టు 05)**ః
నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పెద్దెముల్ ఎస్ఐ వేణుకుమార్ను పెద్దెముల్ మండల మాల మహానాడు సంఘ నాయకులు సన్మానించారు. వారిలో మాల ఎమహానాడు సంఘం మండల అధ్యక్షులు అంజిలప్ప, ఉపాధ్యక్షులు మల్లేష్, రమేష్, ప్రధాన కార్యదర్శి నాగేష్ తదితరులు ఉన్నారు.

## అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు...

### కమిషనర్ ఎం.ఎన్.ఆర్ జ్యోతి



**శామీర్ పేట, మేజర్ న్యూస్ (ఆగస్టు 05)** అనుమతి లేకుండా నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని తూము కుంట మున్సిపాలిటీ కమిషనర్ ఎం.ఎన్.ఆర్.జ్యోతి హెచ్చరించారు. మంగళ వారం తూముకుంట మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ చట్టం 2019 సెక్షన్ 18 ప్రకారం టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీధర్ నేతృత్వంలో సంబంధిత వార్డ్ ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు మరియు టౌన్ ప్లానింగ్ సిబ్బందితో కలిసి మున్సిపాలిటీ పరిధిలోని ఎం.ఎం రెడ్డి కాలనీలోని విజన్ స్కూల్ బిల్డింగ్, వెంకటేశ్వర కాలనీలోని రెండు అక్రమ కట్టడాలను సీజ్ చేశారు.
సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ....
మున్సిపల్ ప్రజలు తాము చేపట్టే నిర్మాణాలకు సంబంధించి అనుమతి పొందిన విధంగా నిర్మాణాలు చేపట్టాలని, నిబంధనలకు విరుద్ధంగా ఎక్కడైనా అక్రమ నిర్మాణాలు చేపట్టిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

విజన్ స్కూల్ బిల్డింగ్ను సీజ్ చేస్తున్న మున్సిపల్ అధికారులు



# లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ జిల్లెల్ గూడ బ్రాంచ్లో పేరెంట్స్ ఓరియంటేషన్




బాలాపూర్ మేజర్ న్యూస్( ఆగస్టు 05):లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ జిల్లెల్ గూడ బ్రాంచ్ లో పేరెంట్స్ ఓరియంటేషన్ ప్రోగ్రాం మంగళవారం నాడు ఎంతో వైభవంగా సాగింది. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులకు విద్యాసంస్థల విధానాలు అకాడమీ ప్రణాళికలు విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలపై అవగాహన కల్పించారు.అధ్యాపకులు విద్యార్థుల విద్య నైపుణ్యం నైతిక సంపన్నంత పై తీసుకుంటున్న శ్రద్ధను ఈ సందర్భంగా తల్లిదండ్రులకు వివరించారు. ఈ సంవత్సరం పరిచయం చేసిన క్రిసాలిస్ స్టూడియోస్ ఒక ప్రత్యేకతల గురించి తెలియజేశారు. టెస్ట్ బుక్స్ వర్సెస్ స్టూడియో విషయానికి వస్తే క్రిసాలిస్ స్టూడియోలు చాలా ముందున్నాయి. సాధారణ పాఠ్యపుస్తకాలు ఎటువంటి కార్యకలాపాలు లేకుండా పాఠాల ముక్కలతో నిండి ఉన్నాయి.క్రిసాలిసు స్టూడియోల విషయాలు అలా కాదు వీటిలో కార్యకలాపాల ద్వారా విద్యార్థులు తమ నేర్చుకున్న వాటిని అర్థం చేసుకొని గుర్తుపెట్టుకుంటారు. ప్రశ్నలు భావనలను పూర్తిగా అర్థం చేసుకునేలా చేస్తుందని, ముఖ్యంగా ఈ క్రీసాలీసు స్టూడియోలో ఏదైనా ప్రామాణిక పరీక్షకు ఆధారమైన జ్ఞానం, అవగాహన, అనువర్తనం నైపుణ్యాన్ని జాగ్రత్తగా చూసుకుంటుందని క్రిసాలిస్ ప్రత్యేకత గురించి చాణిక్య చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో లార్డ్స్ గ్రూప్ ఆఫ్ చైర్మెన్ సిద్దాల బీరప్ప,లార్డ్స్ గ్రూప్ ఆఫ్ వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాసరెడ్డి, డైరెక్టర్ సిద్ధాల శ్రీలత మరియన్ తదితరులు పాల్గొన్నారు.

# నెత్తురోడిన రహదారి...

## ఘోర రోడ్డు ప్రమాదంలో సాఫ్ట్వేర్ ఉద్యోగి దుర్మరణం






మొయినాబాద్ మేజర్ న్యూస్( ఆగస్టు 5 ) ముందు వెళ్తున్న కారును వెనుక నుంచి అతివేగంతో వచ్చి మరో కారు ఢీకొట్టడంతో రోడ్డు అవతల వైపు కారు దూసుకెళ్లింది ఎదురుగా వస్తున్న లారీని ఢీ కొట్టి దాని కింద పడి కారు నుజ్జునుజై కార్లో ఉన్న సాఫ్ట్వేర్ ఉద్యోగి అక్కడికక్కడే మృతి చెందాడు ఈ ఘోర ప్రమాదం హైదరాబాద్ బీజాపూర్ రహదారిపై మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని మృగవాని ఎకో పార్క్ ఎదురుగా మంగళవారం జరిగింది ఇన్స్పెక్టర్ పవన్ కుమార్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం నార్సింగి మున్సిపాలిటీకి చెందిన సిద్ధార్థ( 27) హైదరాబాద్లో సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తున్నాడు మంగళవారం సాయంత్రం మూడు గంటల సమయంలో నార్సింగి నుండి మొయినాబాద్ వైపు తన కార్లో వెళ్తుండగా మృగవాని ఎకో పార్క్ వద్దకు రాగానే వెనుక నుంచి మరో కారు అతివేగంతో వచ్చి సిద్ధార్థ ఉన్న కారును ఢీ కొట్టింది దాంతో సిద్ధార్థ క కారు అదుపు తప్పి డివైడర్ పైనుంచి రోడ్డు అవతల వైపుకు దూసుకెళ్లింది అదే సమయంలో మొయినాబాద్ వైపు నుండి నగరానికి వెళ్తున్న లారీ ఒక్కసారిగా కారును ఢీకొని కారు పైకి దూసుకెళ్లింది దాంతో కారు నుజ్జునుజై కార్లో ఉన్న సాఫ్ట్వేర్ ఉద్యోగి అక్కడికక్కడే మృతి చెందాడు కారులో ఉన్న బెలూన్స్ ఓపెన్ అయిన అతని ప్రాణాలు దక్కలేదు సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని క్రేన్ సాయంతో కారును లారీ కింది నుంచి తీశారు కారులో ఇరుక్కున్న సాఫ్ట్వేర్ ఉద్యోగి సిద్ధార్థ మృతదేహాన్ని బయటకి తీశారు ఈ ప్రమాదంతో హైదరాబాదు వైపు వెళ్తున్న వాహనాలు రోడ్డుపైనే నిలిచిపోయాయి అజీజ్ నగర్ చౌరస్తా వరకు ట్రాఫిక్ జామ్ అయింది పోలీసులు రోడ్డుపై నుంచి కారును లారీని క్రేన్ సాయంతో తొలగించి ట్రాఫిక్ క్లియర్ చేశారు కారును వెనక నుంచి ఢీకొన్న మరో కారు ఆపకుండా వెళ్ళిపోయింది మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఇన్స్పెక్టర్ పవన్ కుమార్ రెడ్డి తెలిపారు.

## మాజీ గవర్నర్ దత్తాత్రేయను కలిసిన బీసీ సంఘం నాయకులు



కందుకూరు, మేజర్ న్యూస్ (ఆగస్టు 05) హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ మంగళవారం మాజీ రాజ్యసభ సభ్యులు తూళ్ళ దేవేందర్ గౌడ్ ను నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తుక్కుగూడ లోని దేవేందర్ గౌడ్ నివాసంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఎగ్గిడి సత్తయ్య, కందుకూరు మండల ఉపాధ్యక్షులు ఇంద్రకంటి రవీందర్ గౌడ్, మండల కురుమ సంఘం అధ్యక్షులు అచ్చన పాండు, ప్రధానకార్య కార్యదర్శి సిద్దాల శ్రీనివాస్ కురుమ, ముచ్చర్ల కురుమ సంఘం అధ్యక్షులు వెంకటేష్, ఏ కుల మల్లేష్ తదితరులు దత్తాత్రేయను మర్యాదపూర్వకంగా కలిశారు.

## ఎమ్మెల్యే బోలో శంకరన్న వరాలు



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( ఆగస్టు:5): మండల కేంద్రము లోని నిరుపేద కుటుంబానికి చెందిన పర్వతాల శివయ్య అనారోగ్యంతో నిమ్స్ హాస్పిటల్ చికిచ్చా పొందుచున్నార నీ ఆ గ్రామ ఎక్స్ వైస్ ఎం పి పి బొడంపాటి చంద్రబాబు గౌడ్ స్థానిక ఎమ్మెల్యే స్థానిక సంస్థల చైర్మన్ ఎమ్మెల్యే శంకర్ దృష్టికి తీసుకుని ఆ బాధితుని గురించి అన్ని విషయాలు వివరంగా తెలిపారని ఆయన తెలిపారు. వివరాలు తెలుసుకున్న ఎమ్మెల్యే శంకరన్న స్పందించి ఆ బాధితుని కుటుంబ సభ్యులకు 2. లక్షాల50. వేల రూపాయల ఎల్ ఓ సి అందించారు అని ఆయన తెలిపారు. తరువాత బాధితుడు శివయ్య ఆరోగ్యం కుదుటపడ. లేదని వైస్ ఎం పి పి. చంద్రబాబు గౌడ్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకుని వెళ్లి రోగి గురించి అన్ని విషయాలు వివరంగా తెలిపా రు. ఎమ్మెల్యే బోలో శంకరుని లాగ మళ్లీ 2. లక్ష ల రూపాయల ఏల్ ఓ సి అందించారని బాధితుని కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే శంకరన్న కు, మాజీ వైస్ ఎం పి పి. చంద్రబాబు గౌడ్ కు ధన్యవాదాలు తెలిపారు.

## మంత్రి శ్రీధర్ బాబుతో షేక్ జహంగీర్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఆగస్టు 05):బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్, మల్లాపూర్ లోని యార్ గార్డెన్ లో మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం అందిస్తున్న రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా, ముఖ్యఅతిథిగా విచ్చేసిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డిని జల్ పల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డి నేటర్ షేక్ జహంగీర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.

## సీఐ శంకర్ కుమార్ నాయక్కు శుభాకాంక్షలు



బాలాపూర్ మేజర్ న్యూస్(ఆగస్టు 05):మీర్ పేట్ పోలీస్ స్టేషన్ కు నూతనంగా వచ్చి పదవి బాధ్యతలు స్వీకరించిన శంకర్ కుమార్ నాయక్ కి పలువురు ప్రజాప్రతినిధులు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బడంగ్ పేట్ మాజీ సర్పంచ్ మాజీ కార్పొరేటర్ సూర్ణగంటి అర్జున్ తోపాటు మాజీ కార్పొరేటర్ ఏనుగు రామిరెడ్డి, సిద్దాల బీరప్ప, భాగ్యనగర్ కోపరేటివ్ బ్యాంకు చైర్మన్ మద్రి నరసింహారెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎస్.కె ఖాలీ ఫాష మహేశ్వరం నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ సిలువేరు సాంబశివ, 28 డివిజన్ అధ్యక్షులు బొట్టు వెంకటేష్, మేళ పవన్ కుమార్, ప్రదీప్, శివ, కిట్టు, తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. సిఐ శంకర్ నాయక్ పోలీస్ శాఖలో మరిన్ని మంచి అవకాశాలు లభించాలని వక్తలు అన్నారు.

## చేవెళ్లలో బాలికల వసతి గృహం వెంటనే ప్రారంభించాలి

### -తహసీల్దార్కు ఏబీవీపీ నాయకుల వినతి




చేవెళ్ల, మేజర్న్యూస్ (ఆగస్టు 5) : చేవెళ్ల పట్టణంలో చదువుతున్న కళాశాల విద్యార్థులకు వసతి గృహం లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుర్వ మహిపాల్ అన్నారు. చేవెళ్లలో బాలికల సంక్షేమ హాస్టల్ వెంటనే ప్రారంభించాలంటూ మంగళవారం తహసీల్దార్ కృష్ణయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుర్వ మహిపాల్ మాట్లాడుతూ.... చేవెళ్లలో చదువుతున్న విద్యార్థులు గతంలో అద్దె భవనంలో ఉండేవారని, ఈ ఏడాది భవనం లేకపోవడంతో ఇంటి నుంచి రావడానికి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.విద్యార్థుల వసతి ఏర్పాటుకు స్వంత భవనం కోసం స్థలం కేటాయించాలని, ఈ ఏడాది అద్దె భవనంలోనైన వసతి కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున్న ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు జైపాల్, మల్లేష్, హరికృష్ణ, ఆకాష్, వెంకటేష్, నరేష్ తదితరులు ఉన్నారు.

## మున్సిపల్ కమిషనర్కు సన్మానం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఆగస్టు 05):జల్ పల్లి మున్సిపల్ కమిషనర్ వెంకట్రామ్ ను కార్యాలయ సిబ్బంది మంగళవారం ఘనంగా సన్మానించారు. జల్ పల్లి మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బంది విధులను సక్రమంగా నిర్వహించే విధంగా కృషి చేస్తూ, సిబ్బందికి అన్ని విధాలుగా కమిషనర్ అండగా ఉంటూ సహకరిస్తారని, అందుకు నిదర్శనంగా ఈ సన్మానం చేయడం జరిగిందని సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ శాఖ అధికారి ఎం శ్రీనివాస్, పారిశుద్ధ్య విభాగం సూపర్వైజర్ బి కుమార్, సిబ్బంది గణేష్,పారిశుద్ధ్య మహిళ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# తాండూరు-జహిరాబాద్ రోడ్డు బాగుచేయండి సార్

## - ప్రమాదంలో ఆత్మూర్ గుట్ట ...


ఆత్మూర్ గుట్ట వద్ద ఇబ్బంది పడుతున్న వహణదారులు
ప్రధాన రహదారిపై పడిన గుంత

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (ఆగస్టు 05):** తాండూరు - జహిరాబాద్ మార్గంలో పెద్దేముల్ మండల ఆత్మూర్ గుట్ట వద్ద గుంతలు పడి, రోడ్డు ఇరువైపుల బీటీ కొట్టుకపోయి ప్రమాదంగా ఉన్నందు న ప్రధాన రోడ్డును బాగుచేయాలని ప్రయాణికులు కోరుతున్నారు. ప్రతి నిత్యం జహిరాబాద్, బిదర్ వెళ్లే ప్రయాణికులు వేల సంఖ్యలో ప్రయాణం చేస్తున్నందున ప్రమాదక రంగా మారిన సుమారు 300 మీటర్ల రోడ్డును బాగుచేయాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ఈ రోడ్డు గుంతలు పడటం వల్ల ఆత్మూర్ గుట్ట ఎక్కెటప్పుడు, దిగే టప్పుడు వహణాలకు ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉన్నందున సంబందిత అధికారులు వెంటనే స్పందించి రోడ్డు బాగుచేయాలని తట్టెపల్లి, బండమీదిపల్లి, పాషాపూర్, జైరాంతండాతో పాటు పలు గ్రామాల ప్రయాణికులు కోరుతున్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

- కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి
- జిల్లా స్థాయి ఏర్పాట్లపై విభాగాధిపతులతో సమీక్ష





**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్(ఆగస్ట్ 5):** ఈ నెల 15న మేడ్చల్ కలెక్టరేట్ ఆవరణలో జరగును న్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఎలాంటి లోటు పాట్లు లేకుండా విజయ వంతంగా నిర్వహించాల న్నదే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, డి. విజయేందర్ రెడ్డిల తో కలిసి వివిధ శాఖల అధికారులతో ఏర్పాట్ల పై సమావేశం నిర్వహించారు. వేదికగా మారబోయే మేడ్చల్ కలెక్టరేట్ ప్రాంగణంలో... ముఖ్య అతిథులు, అధికారులు, ప్రజలు విచ్చేసే నేపథ్యంలో వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుం డా అన్ని అవసరమైన సౌకర్యాలు కల్పించాలన్నారు. గౌరవ వందనం, పోలీసు బందోబస్తుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. షామియానాలు, కుర్చీలు, బారికేడింగ్ ఏర్పాట్లను పర్యవేక్షించడంతో పాటు వేదికను రంగురంగుల పూలతో అందంగా అలంకరించాలన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని ట్రాన్స్కో అధికారులకు సూచించారు. సౌండ్ సిస్టమ్, మైకింగ్ వంటి సాంకేతిక ఏర్పాట్లను పూర్తి స్థాయిలో సిద్ధం చేయాలన్నారు.

పాఠశాలల విద్యార్థులచే దేశభక్తి భావాలను పెంపొందించే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని విద్యాశాఖ అధికారులకు సూచించారు. విధుల్లో ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందజేసేందుకు అన్ని శాఖల నుండి వివరాలు సమర్పించాలన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అత్యుత్తమంగా నిర్వహించేందుకు అన్ని శాఖల మధ్య సమన్వయం అత్యంత అవసరమని కలెక్టర్ మను చౌదరి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో రెవెన్యూ అధికారిణి జె ఎల్పీ హరిప్రియ, కలెక్టరేట్ పరిపాలన అధికారి రామ్ మోహన్, పోలీసు అధికారులు, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పారదర్శక పాలనకు భువన్ యాప్ కీలకం

## - స్పెషల్ ఆఫీసర్ ఆర్. పుష్పలత



వంద రోజుల కార్యక్రమంలో దమ్మాయిగూడా అధికారులు..గ్రామస్తులు

**కీసర,మేజర్ న్యూస్ (ఆగస్ట్, 5):** భువన్ యాప్ వినియోగం వల్ల మున్సిపల్ పరిపాలన మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా మారుతుందని మున్సిపల్ ప్రత్యేక అధికారిణి ఆర్. పుష్పలత తెలిపారు. వందరోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని చీర్యాల గ్రామంలో మంగళవారం కమిషనర్ ఎస్. వెంకటరెడ్డి తో కలిసి ఆమె విస్తృతమైన అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ప్రత్యేక అధికారిణి పుష్పలత మాట్లాడుతూ... భవనాల జియో-ట్యాగింగ్, ఆస్తుల వివరాల నమోదు, పన్నుల సమాచారం ఆధారంగా సేవల సమర్థవంతమైన నిర్వహణకు భువన్ యాప్ కీలకంగా మారుతుందన్నారు. అక్రమ నిర్మాణాల గుర్తింపు, పన్నుల వంపిణీ లోపాలను సరిచేసేందుకు ఇది ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. కార్యాచరణలో భాగంగా గ్రామమంతా పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధుల నివారణకు ఇంటింటికీ ప్రచారం చేశారు. భూగర్భ మరియు ఓపెన్ డ్రెయిన్లను శుభ్రం చేయడంతో పాటు బ్లీచింగ్ పౌడర్ వినియోగించారు. రోడ్లకు ఇరువైపులా పెరిగిన పిచ్చిమొక్కలు, పొదలను తొలగించారు. పొడి మరియు తడి వ్యర్థాలను వేరు చేసి వేయాలన్న సూత్రాన్ని ప్రజలకు వివరించారు. గృహ స్థాయిలో సేంద్రీయ వ్యర్థాలతో కంపోస్టింగ్ చేయడం ద్వారా పరిసరాల పరిశుభ్రతను మెరుగుపరుచుకోవచ్చని అధికారులు సూచించారు. వనమహోత్సవంలో భాగంగా గ్రామంలోని ప్రతి ఇంటికి మొక్కలు పంపిణీ చేశారు. మొత్తం 19,870 మొక్కలు ప్రజలకు అందజేశారు. పర్యావరణ పరిరక్షణకు సహకారం అందించే క్రమంలో సింగిల్-యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు మైక్ ద్వారా ర్యాలీ నిర్వహించి ప్రజల్లో చైతన్యం కల్పించారు. అలాగే వాణిజ్య లైసెన్సుల పరిశీలన చేపట్టి, సంబంధిత వ్యాపారుల వివరాలను నమోదు చేశారు. భువన్ యాప్ ద్వారా ఆస్తుల సర్వే నిర్వహించబడింది. ఈ కార్యక్రమాల్లో, డీఈఈ బాల మురళి, మున్సిపల్ మేనేజర్ ఏ. వెంకటేశం, పంచాయతీ కార్యదర్శి నారాయణ గౌడ్, సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రభు, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# కుల్కచర్ల మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు

### పరిగి వ్యవసాయ సహాయ సంచాలకురాలు లక్ష్మీ కుమారి


రికార్డులను పరిలిస్తున్న వ్యవసాయ సహాయ సంచాలకురాలు లక్ష్మీ కుమారి

**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 05)** రైతులకు ఎమ్మార్పీకి మించి ఎరువులు అమ్మినా, యూరియాకు వేరే ఎరువులు లింక్ చేసి అమ్మినా, కృత్రిమ కొరత సృష్టించాలని చూసినా డీలర్లపై కేసులు నమోదు చేసి, లైసెన్సులు రద్దు చేస్తామని పరిగి వ్యవసాయ సహాయ సంచాలకురాలు లక్ష్మీ కుమారి హెచ్చరించారు. మంగళవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులు, స్టాక్ రిజిస్టర్ లను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం మండలంలో రైతులకు కావాల్సిన ఎరువులు, యూరియా తగినన్ని నిల్వలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ తనిఖీల్లో ఆమె వెంట మండల వ్యవసాయ శాఖ అధికారి వీరస్వామి పాల్గొన్నారు.

# నోరులేని మూగజీవాలను ఉత్తమమైన వైద్య సేవలు అందించాలి...

### జిల్లా అదనపు కలెక్టర్ ఎం.సుధీర్



**వికారాబాద్, మేజర్ న్యూస్ (ఆగస్టు 05):** నోరు లేని మూగ జీవాలకు ఉత్తమమైన వైద్య సేవలు అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సుధీర్ అన్నారు. మంగళవారం ఆయన వికారాబాద్ జిల్లాలో పశు సంవర్ధక శాఖ, పశు వైద్య శాలను మరియు పశువుల దవాఖానా ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... వర్షా కాలం ఉన్నందున నోరు లేని మూగ జీవాలకు డాక్టర్స్ ,సిబ్బంది అందరు అందుబాటులో ఉండి పశువులకు ఉత్తమమైన సేవలు అందించాలని ఆదేశించారు. పశువులకు సంబంధించిన రిజిస్టర్లను చూసి ప్రతి రోజు ఎన్ని పశువులు ఆసుపత్రికి వస్తాయి, సిబ్బంది అందరు అందుబాటులో ఉంటు న్నారా, డాక్టర్లు, సిబ్బంది అందరు సమయ పాలన పాటించాలని, ప్రతి రోజు ఆసుపత్రికి తీసుకువచ్చే పశువులకు సరి అయిన వైద్యం అందించాలని, ఆసుపత్రి పరిసర ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయలక్ష్మి, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలి

### మండల వైద్యాధికారి కిరణ్ కుమార్ గౌడ్



**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 05)** సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని మండల వైద్యాధికారి కిరణ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలతో సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. ప్రతి గ్రామాలలో సీజనల్ వ్యాధులు టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు రాకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. గ్రామాలలో ప్రజలకు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని అన్నారు. ఆస్పత్రిలో అందుబాటులో అన్ని రకాలైన మందులు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పరిశుభ్రమైన పౌష్టికాహారం అందించాలి

● కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి
● కుషాయిగూడలోని బాలికల టీఎంఆర్ఎస్ జూనియర్ కాలేజ్ వసతి గృహాన్ని ఆకస్మికంగా పరిశీలించిన కలెక్టర్



వంట శాలలో పరిశీలిస్తున్న కలెక్టర్ మను చౌదరి..

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(ఆగస్టు,05):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి మంగళవారం కుషాయిగూడలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్ (గర్ల్స్), కుత్బుల్లాపూర్ వసతి గృహాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పరిశుభ్రమైన పౌష్టికాహారాన్ని అందిస్తూ, వారి ఆరోగ్యాన్ని కాపాడేందుకు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.వసతి గృహంలో ప్రస్తుతం ఉన్న విద్యార్థుల సంఖ్యపై కలెక్టర్ రికార్డులు పరిశీలించారు. స్టోర్‌రూమ్, వంటగది, భోజనగదులను తనిఖీ చేశారు. మెనూ ప్రకారం అల్పాహారం, మధ్యాహ్న భోజనం, రాత్రి భోజనం, స్నాక్స్ అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఆహార నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించారు.

అనంతరం విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడిన కలెక్టర్, స్టడీ అవర్ ఎలా సాగుతోందో తెలుసుకున్నారు. ఎలాంటి సబ్జెక్టులు చదువుతున్నారు, సిద్ధత ఎలా ఉంది, భవిష్యత్తులో ఏమవ్వాలని ఆశిస్తున్నారు అనే అంశాలపై విద్యార్థులను ఆత్మీయంగా పలకరించారు. వారు ఆడే ఆటల గురించి కూడా ఆసక్తిగా అడిగారు. వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించేలా ప్రేరణాత్మకంగా మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి మాట్లాడుతూ,... “ఎలాంటి ఒత్తిడి లేకుండా చదవండి. వెనుకబడిన సబ్జెక్టులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టండి. ఇష్టపడి చదవడం వల్లే నిజమైన విజయం సాధించగలుగుతారు. మానసిక ఒత్తిడికి గురికాకండి. ఇంటర్మీడియట్ విద్యే మీ భవిష్యత్తుకు తొలి మెట్టు, లక్ష్య సాధనకు దిశానిర్దేశం” అని సూచించారు.

విద్యార్థులు ఎలాంటి సమస్యలు ఎదుర్కొంటున్నారో ధైర్యంగా చెప్పాలని కోరిన కలెక్టర్, వాటిని సమీక్షించి నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ అభివృద్ధి అధికారి కాంతమ్మ, కాప్రా తహశీల్దార్ సుచరిత, ప్రిన్సిపాల్ సునీత రాణి తదితరులు పాల్గొన్నారు.



# 9ఏళ్ల బాలికపై అత్యాచారయత్నం...

● నిందితునికి దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించిన స్థానికులు ● నిందితుడుపై కేసు నమోదు ● ఎస్సై భరత్ కుమార్ రెడ్డి

పూడూర్, మేజర్ న్యూస్ (ఆగస్టు 5): తొమ్మిదేళ్ల మైనర్ బాలికపై ఓ వ్యక్తి అత్యాచారానికి ప్రయత్నించాడని ఎస్సై భరత్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని నేవీ రాడర్ లో పనిచేస్తున్న బీహార్ కు చెందిన వ్యక్తి అదే ప్రాంతానికి చెందిన ఓ చిన్నారిని అత్యాచార ప్రయత్నం చేసినట్లు వెల్లడించారు.స్థానికులు నిందితుడిని పట్టుకొని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు.పోలీసులు తెలిపి వివరాల ప్రకారం.. బీహార్ రాష్ట్రానికి చెందిన కృష్ణకుమార్ తండ్రి విడ్జ్ కిషోర్ కుమార్(24)వృత్తి కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఉదయం మందాజ 8:30 గంటల



సమయంలో బాలికను రేకుల షెడ్డులోకి తీసుకెళ్లి నోట్లో గుడ్డలు పెట్టి అత్యాచారం చేయడానికి ప్రయత్నించినట్లు తెలిపారు. వైద్య పరీక్షల అనంతరం కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. అనంతరం..చిన్నారిపై అత్యాచారయత్నానికి ప్రయత్నించిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని పలు ప్రజా సంఘాల డిమాండ్ చేశాయి. ఆడపిల్లల జోలికి వస్తే అదే చివరి రోజు కావాలని అన్నారు.

# ద్విచక్ర వాహనాల దొంగ అరెస్టు

● 4 వాహనాలు స్వాదీనం ● వివరాలు వెల్లడించిన ఏసిపి లక్ష్మినారాయణ




వివరాలు వెల్లడిస్తున్న ఏసిపి లక్ష్మినారాయణ

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 05):
ఇండ్లు, దురాణాల ముందు తాళాలు వేసి నిలిపిన వాహనాలనే టార్గెట్‌గా చేసుకుని అపహరించుకు పోతున్న దొంగను షాద్‌నగర్ పోలీసులు అరెస్టు చేశారు. ఇందుకు సంబందించి పూర్తి వివరాలను మంగళవారం షాద్‌నగర్ ఏసిపి లక్ష్మినారాయణ మీడియాకు వెల్లడించారు. కొందుర్గు మండలం చెరుకుపల్లి గ్రామానికి చెందిన నర్సింహులు జూన్ 19న తన ద్విచక్రవాహనాన్ని షాద్‌నగర్ ఆర్టీసి బస్టాండ్‌లో గల కొరియర్ సంస్థ పక్కలో పార్క్ చేసి తాళం వే సి వెల్లిపోయాడు. తిరిగి జూన్ 21న అక్కడికి వచ్చి చూడగా వాహనం కనిపించక పోవడంతో అదే రోజు షాద్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు విచారణ ప్రారంభించిన పోలీసులు సాంకేతిక ఆధారాలు సేకరించి ఆగస్టు 4న కొత్తూరు మండలం ఇన్ముల్‌నర్వ గ్రామానికి చెందిన కొర్రా వినోద్‌ను అదుపులోనికి తీసుకున్నారు. పోలసులు తమదైన శైలిలో విచారణ చేయగా నిందితుడు దొంగతనాలను అంగీకరించాడు.

నిందితుడి నుండి నాలుగు ద్విచక్రవాహనాలను పోలీసులు స్వాదీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు. గతంలో సైతం నిందితుడిపై పలు పోలీస్ స్టేషన్‌లలో 11 ద్విచక్ర వాహనాలను దొంగిలించిన కేసులు నమోదై జైలు జీవితాన్ని గడపినట్లు ఏసిపి తెలిపారు. శంషాబాద్ డిసిపి రాజేశ్, అడిషనల డిసిపి పూర్ణచందర్, షాద్‌నగర్ ఏసిపి లక్ష్మినారాయణ పర్యవేక్షణలో పట్టణ సిఐ విజయ్‌కుమార్, డిఐ వెంకటేశర్లు ఆద్వర్యంలో డిఎస్ఐ శివారెడ్డి, క్రైమ్ సిబ్బంది రవీందర్, సంతోష్, కరుణాకర్, జాకీర్, రాజులు కేసు చేదనలో చాకచక్యంగా వ్యవహరించారని వారికి ఉన్నతాధికారుల చేతుల మీదుగా తగు రివార్డులు అందజేయడం జరుగుతుందని ఏసిపి తెలిపారు.




# రక్త మోడిన రహదారి...

## రోడ్డు ప్రమాదంలో సాఫ్ట్వేర్ ఉద్యోగి మృతి ..



**మొయినాబాద్ మేజర్ న్యూస్( ఆగస్టు 5 )** ముందు వెళ్తున్న కారును వెనుక నుంచి అతివేగంతో వచ్చి మరో కారు ఢీకొట్టడంతో రోడ్డు అవతల వైపు కారు దూసుకెళ్లింది ఎదురుగా వస్తున్న లారీని ఢీ కొట్టి దాని కింద పడి కారు నుజ్జునుజై కార్లో ఉన్న సాఫ్ట్వేర్ ఉద్యోగి అక్కడికక్కడే మృతి చెందాడు ఈ ఘోర ప్రమాదం హైదరాబాద్ బీజాపూర్ రహదారిపై మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని మృగవాని ఎకో పార్క్ ఎదురుగా మంగళవారం జరిగింది ఇన్స్పెక్టర్ పవన్ కుమార్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం నార్సింగి మున్సిపాలిటీకి చెందిన సిద్ధార్థ( 27) హైదరాబాద్లో సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తున్నాడు మంగళవారం సాయంత్రం మూడు గంటల సమయంలో నార్సింగి నుండి మొయినాబాద్ వైపు తన కార్లో వెళ్తుండగా మృగవాని ఎకో పార్క్ వద్దకు రాగానే వెనుక నుంచి మరో కారు అతివేగంతో వచ్చి సిద్ధార్థ ఉన్న కారును ఢీ కొట్టింది దాంతో సిద్ధార్థ క కారు అదుపు తప్పి డివైడర్ పైనుంచి రోడ్డు అవతల వైపుకు దూసుకెళ్లింది అదే సమయంలో మొయినాబాద్ వైపు నుండి నగరానికి వెళ్తున్న లారీ ఒక్కసారిగా కారును ఢీకొని కారు పైకి దూసుకెళ్లింది దాంతో కారు నుజ్జునుజై కార్లో ఉన్న సాఫ్ట్వేర్ ఉద్యోగి అక్కడికక్కడే మృతి చెందాడు కారులో ఉన్న బెలూన్స్ ఓపెన్ అయిన అతని ప్రాణాలు దక్కలేదు సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని క్రేన్ సాయంతో కారును లారీ కింది నుంచి తీశారు కారులో ఇరుక్కున్న సాఫ్ట్వేర్ ఉద్యోగి సిద్ధార్థ మృతదేహాన్ని బయటకి తీశారు ఈ ప్రమాదంతో హైదరాబాదు వైపు వెళ్తున్న వాహనాలు రోడ్డుపైనే నిలిచిపోయాయి అజీజ్ నగర్ చౌరస్తా వరకు ట్రాఫిక్ జామ్ అయింది పోలీసులు రోడ్డుపై నుంచి కారును లారీని క్రేన్ సాయంతో తొలగించి ట్రాఫిక్ క్లియర్ చేశారు కారును వెనక నుంచి ఢీకొన్న మరో కారు ఆపకుండా వెళ్ళిపోయింది మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఇన్స్పెక్టర్ పవన్ కుమార్ రెడ్డి తెలిపారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలు

# నిరుపేదలకు వరాలు

● బీజేపీ రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు బొక్క నర్సింహ రెడ్డి ● కందుకూరులో సంపర్క అభియాన్ కార్యక్రమం



మండల కేంద్రంలో సంపర్క అభియాన్ కార్యక్రమం

**కందుకూరు, మేజర్‌న్యూస్ (ఆగస్టు 05):** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నిరుపేదలకు వరాలుగా మారాయని బీజేపీ రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు బొక్క నర్సింహరెడ్డి అన్నారు. బీజేపీ సంపర్క అభియాన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల బీజేపీ అధ్యక్షులు నిమ్మ అంజిరెడ్డి ఆధ్వర్యంలో కందుకూరు మండల కేంద్రంలో ఇంటింటికి కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. బడుగుబలహీన వర్గాలకు సంక్షేమం, గ్రామగ్రామాన అభివృద్ధి పథకాలు మేలుచేశాయని పేర్కొన్నారు. ప్రతి పేద వాడికి పథకాలు అందించడంతో ప్రధాని నరేంద్రమోడికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మహేశ్వరం అసెంబ్లీ కన్వీనర్ ఎల్మటి దేవేందర్ రెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శి లక్ష్మణ్, సీనియర్ నాయకులు జిట్ట రాజేందర్‌రెడ్డి, ఎగ్గిడి సత్తయ్య, నల్లబోలు నర్సింహరెడ్డి, గంగుల కృష్ణారెడ్డి, వెంకట్‌రెడ్డి, ఊటు మహేందర్, అంబటి యాదగిరి, గౌర ప్రభాకర్, రఘునందన్, రవీందర్ గౌడ్, కళ్లెం సుధాకర్‌రెడ్డి, చెన్నారెడ్డి, సామల దయాకర్‌రెడ్డి, నర్సింహ, సురేష్ గౌడ్, పాండు, ఆంజనేయులు, యాదగిరి, నవీన్,బాలరాజ్, కృష్ణ, డిల్లీ అనిల్, నరేందర్, శ్రీశైలం, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జనాభా లెక్కన బీసీ రిజర్వేషన్లు బీసీల హక్కు..



## ● రాజకీయ పార్టీల బిక్షం కాదు ● టీజేఏసీ చైర్మన్ ముకుంద నాగేశ్వర్

**పరిగి రూరల్, మేజర్ న్యూస్(ఆగస్టు 05):**
జనాభా లెక్కల ప్రకారం బీసీ రిజర్వేషన్లు బీసీలు హక్కు అని, రాజకీయ నాయకుల బిక్ష కాదని టీజేఏసీ చైర్మన్ ముకుంద నాగేశ్వర్ అన్నారు.బీసీలు ఓటు చైతన్యం, ప్రజాస్వామిక పోరాటాల ద్వారా రాజ్యాంగ బద్దంగా హక్కులను సాధించుకోవాల న్నారు. దేశవ్యాప్తంగా ఎటువంటి కులగణన, జనగణన, లేకుండా అప్పటి ప్రస్తుత కేంద్రప్రభుత్వం ఈ.డబ్ల్యూ.ఎస్ పేరుతో 6 శాతం లేని వర్గాలకు 10 శాతం విద్య, ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్లు కల్పించినట్లు, ఈ పార్లమెంట్ సమావేశాలలో ఆర్డినెన్స్ ద్వారా బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాలలో 54 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని ఆయన తెలిపారు.పార్లమెంట్ లో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ ఎంత జనాభాకు అంత వాటాఅన్న నినాదం శుభ పరిణామం కావున కాంగ్రెస్ పార్టీ విద్య, ఉద్యోగ, చట్టసభల్లో మరియు పార్టీ పదవుల్లో కూడా దేశవ్యాప్తంగా ఈ నిబంధనలు పాటించి అమలు చేయాలని కోరారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత ప్రభుత్వాలు నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే మరియు కులగణన చారిత్రాత్మక ఘట్టాలు వీటిని క్రోడీకరించి బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలన్నారు.తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు బీసీల రిజర్వేషన్ కోసం ఢిల్లీలో ధర్నా చేసి కేంద్రంపై నెట్టేసి చేతులు దులుపుపోకుండా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కులగణన రిపోర్ట్ శాసనసభలో ప్రవేశ పెట్టిన సమయంలో పిసిసి అధ్యక్షుడి మాటతో పార్టీ పరంగా నైనా రిజర్వేషన్లు అమలు చేస్తాం అన్నట్లుగా రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు అమలు చేయాలి అన్నారు. తెలంగాణాలో బీసీల ఓట్లు లేకుండా ఒక ఎంపీటీసీ, జడ్పిటిసి, ఎమ్మెల్యే, ఎంపీ కూడా గెలవలేని ఒకటి రెండు సామాజిక వర్గాలు రాజకీయ పార్టీల ముసుగులో జనాభాకు మించి తమ వర్గాలకి చట్టసభల్లో ప్రాధాన్యం కల్పిస్తూ బీసీల హక్కులను హరిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.ఓటు చైతన్యంతో తమ ఓటు తామే వేసుకుంటే అన్ని జనరల్ స్థానాలు గెలిచే అవకాశం ఉన్న బీసీలు అల్పసంఖ్యక వర్గాలకు పార్టీల ముసుగులో బానిసత్వం చేస్తూ తీవ్రంగా నష్టపోతున్నారు, స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు చాలా నియోజకవర్గాల్లో బీసీ ఎమ్మెల్యేలు లేని ,గెలవని పరిస్థితి ప్రజాస్వామ్య వ్యవస్థకు మాయని గాయం వంటిదన్నారు.
తెలంగాణ ఇంచార్జ్ ఏఐసిసి మెంబర్ మీనాక్షి నటరాజన్ పాదయాత్ర ద్వారా సామాజిక న్యాయ సాధనలో భాగంగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని మూడు జిల్లాలో మీ పార్టీ అధ్యక్షులు ఒకే సామాజిక వర్గం కావున బీసీలకు పార్టీ పరంగా జిల్లా అధ్యక్ష పదవులను కేటాయిస్తారని, అదేవిధంగా స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు పరిగి నియోజకవర్గ ఎమ్మెల్యే స్థానం బీసీలకు కేటాయించలేదు, అదేవిధంగా 2009లో ఏర్పడిన చేవెళ్ల లోక్ సభ కు4 సార్లు ఎన్నికలు జరిగినా ఇప్పటివరకు కూడా బీసీలకు కేటాయించలేదు కావున రాబోవు శాసనసభ, లోక్ సభ ఎన్నికల్లో ఈ స్థానాలతో పాటు తెలంగాణలో ఇప్పటివరకు బీసీలకు కేటాయించని జనరల్ ఎమ్మెల్యే, ఎంపీ, జిల్లా పరిషద్ చైర్మన్, ఎమ్మెల్సీ, స్థానాలన్నింటినీ కాంగ్రెస్ పార్టీ తరుపున బీసీలకు కేటాయిస్తారని ,ప్రస్తుత వికారాబాద్ జిల్లాలోని మూడు జనరల్ స్థానాలలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, మరియు గతంలో మీ పార్టీ నుండి పోటీ చేసి ఓడిపోయి ప్రస్తుతం ఇతర పార్టీ నుండి గెలిచిన చేవెళ్ల ఎంపీ,అందరూ ఒకే సామాజిక వర్గం కావున ప్రస్తుత ప్రభుత్వములో రాష్ట్ర, జిల్లా స్థాయి నామినేటెడ్ పదవులు, రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో ఎంపీటీసీ, జడ్పిటిసి, సర్పంచ్, జిల్లా పరిషత్ చైర్మన్ అన్ని జనరల్ స్థానాలన్నింటిని మీ పార్టీ తరుపున బీసీలకు కేటాయించి దశాబ్దాలుగా బీసీలకు జరిగిన అన్యాయాన్ని, నష్టాన్ని కొంత వరకు భర్తీ చేయాలని కోరారు. ప్రజా స్వామ్యాధికారానికి రాని జాతులు అంతరించి పోతాయి కావున బీసీలు సంఘటిత ఐక్య పోరాటాల ద్వారా ఓటు చైతన్యంతో అధికార సాధన దిశగా అడుగులు వేయాలని కోరారు.

# రూ.60 వేల సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

**పెద్దెముల్, మేజర్న్యూస్ (ఆగస్టు 05)**:
అనారోగ్యంతో ఆసుపత్రిపాలై చికిత్స పొందిన వెంకటయ్య కుటుంబానికి రూ. 60 వేల సిఎంఆర్ఎఫ్ ఆర్థిక సహాయం చెక్కును తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అందించారు. బషీరాబాద్ మండలం జీవన్గీ గ్రామానికి చెందిన కొత్తూరు చిన్న వెంకటయ్య ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధి తో నగరంలోని మమతా ఆస్పత్రి లో చేరారు. ఇలా చికిత్స పొందిన నేపథ్యంలో అందుకు సంబంధించిన ముఖ్యమంత్రి సహాయ నిధి సీఎంఆర్ఎఫ్ ఆర్థిక సహాయం గా రూ. 60 వేలు విడుదలవ్వగా సంబంధిత చెక్కును మహేందర్ రెడ్డి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం తమ బాధ్యతని చెప్పారు. సీనియర్ నాయకులు మాణిక్ రెడ్డి, నితిన్ రెడ్డి తదితరులు ఆయనతో ఉన్నారు.



# వీఓఏలకు ఉల్లాస్ వర్క్ షాప్ శిక్షణ కార్యక్రమం

**దోమ, మేజర్న్యూస్ (ఆగస్టు 05)**:
దోమ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వీ ఓఏలకు ఉల్లాస్ అనే ఒకరోజు వర్క్ షాప్ శిక్షణ కార్యక్రమాన్ని మండల విద్యాధికారి వెంకట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉల్లాస్ అనేది కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఒక పథకం ఇది ముఖ్యంగా వయోజన విద్యను ప్రోత్సహించడానికి నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చడానికి ఉద్దేశించారు. ఈ కార్యక్రమం కేంద్ర ప్రాయోజిత కార్యక్రమాలలో ఒకటి ఇది 2026 నుండి 2027 వరకు అమలులో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం పాఠశాల విద్యా అవకాశం కోల్పోయిన 15 సంవత్సరాలు ఆ పైబడిన నిరక్షరాశులకు జాతీయ విద్యా విధానానికి అనుగుణంగా ప్రాథమిక అక్షరాస్యత ప్రాథమిక విద్యతో పాటు డిజిటల్ అక్షరాస్యత కీలకమైన జీవన నైపుణ్యాలు ఆర్థిక అక్షరాస్యత వృత్తి నైపుణ్యాలు నిరంతర విద్యను అందించడమే ఉల్లాస్ లక్ష్యం ఈ కార్యక్రమంలో ప్రాథమిక అక్షరాస్యత కీలకమైన జీవన నైపుణ్యాలు ప్రాథమిక విద్య వృత్తి నైపుణ్యాలు నిరంతర విద్య తోపాటు అవగాహనతో చదవడం రాయడం అంకెలు గుర్తించడం కనీస సామర్థ్యాలతో కూడిన లెక్కలు చేయడం నేర్పించడం జరుగుతుందన్నారు. ఉల్లాస్ పథకం ఆఫ్లైన్ ఆన్లైన్ విధానాలలో అక్షరాస్యత కార్యక్రమం అమలు చేయబడును అభ్యాసకులకు స్వచ్ఛంద బోధకులను ఉల్లాస యాప్ నందు నమోదు చేయాలి అభ్యాసకులు స్వచ్ఛంద బోధకులు ఆన్లైన్ ద్వారా ఎవరికి వారు నమోదు చేసుకుని సదుపాయం కలదు ఉల్లాస్ పోర్టల్ మొబైల్ యాప్ లో నిరక్షరాస్యులకు ప్రాథమిక అక్షరాస్యత ప్రాథ మిక విద్య సంఖ్యా పరిజ్ఞానం కీలకమైన జీవన నైపుణ్యాలను నేర్చుకొనుటకు కావలసిన బోధన సామాగ్రి అందుబాటులో ఉంటాయి ఈ కార్యక్రమంలో భాగం గా వివోఏలు స్వచ్ఛంద కార్యకర్తలు ఆశ వర్కర్లు అంగన్వాడి వర్కర్లు ఇంటింటికి తిరిగి నిరక్షరాశులను బోధించడానికి ఆసక్తి ఉన్న స్వచ్ఛంద ఉపాధ్యా యులను గుర్తిస్తారు మీరు నమోదు చేసుకుంటారు వీరు మహిళా సమైక్య సంఘాలు ఎంత అందులో నిరక్షరాశులు ఎంత అనే విషయాలను గుర్తించి ఉల్లాస యాప్ లో నమోదు చేస్తారు దీనిని రెండు రోజుల్లో పూర్తి చేయాల్సి ఉంటుంది 15 నుంచి 20 మంది సభ్యులకు ఒక వాలంటీర్ ను నియమించి శిక్షణ ఇస్తారు శిక్షణ కేంద్రాలుగా తరగతి గదులు పంచాయతీ కార్యాలయాలు ప్రభుత్వ పాఠశాలలు కమ్యూనిటీ భవనాలు ఉన్నత విద్యాసంస్థలు గైడ్స్ అంగన్వాడీ కేంద్రాలుగా ఉంటా యి. వీరికి శిక్షణలో భాగంగా అక్షర వికాసం మార్గదర్శిని వర్క్ షీట్స్ మూల్యాంకన పరీక్ష పత్రాలు ఇవ్వడం జరుగుతుంది ఇవి అభ్యాసకులకు మాతృభాషలో నేర్చుకోవడానికి వీలుగా ఉంటుంది ఈ ఉల్లాస్ శిక్షణకు సంబంధించి డిటిహెచ్ టీవీ ఛానల్ నెంబర్ 14 లో క్రమం తప్పకుండా ప్రాంతీయ భాషలో వయోజన అభ్యాసకుల కోసం పాఠాలను ప్రసారం చేస్తుంది ఈ కార్యక్రమం ప్రతిరోజు రెండు గంటల పాటు మొత్తం 200 గంటలు బోధనను నిర్దేశించిన మాడ్యూల్ ప్రకారం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గ్యామా ఏపీఎం శోభ, ఆర్ పి సి సి ఓ నజీర్,సి ఆర్ పి లు,సి సి ఓ లు,వివోఏలు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి యువత ఎదగాలనే ఉద్దేశ్యంతో ముద్ర రుణాలు పంపిణీ చేస్తుంది

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సదానంద్ రెడ్డి



**వికారాబాద్,మేజర్ న్యూస్(ఆగస్టు05):** ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి యువతను తీర్చిదిద్దాలనే ఉద్దేశ్యంతో ముద్ర రుణాలను కేంద్రం పంపిణీ చేస్తుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సదానంద్ రెడ్డి తెలిపారు. మంగళవారం వికారాబాద్ మండలంలోని రాళ్ల చిట్టెంపల్లి, మైలార్ దేవరం పల్లి గ్రామాల్లో బూత్ అధ్యక్షులు చారి, పాండురంగా రెడ్డి, ఎంపిటిసి ప్రభారీ బస్వలింగంల ఆధ్వర్యంలో ఇంటింటికి బీజేపీ కార్యక్రమం ప్రారంభించి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశంలో 31.2 లక్షల మంది రైతులకు పెట్టుబడి సహాయం కేంద్ర ప్రభుత్వం చేస్తుందని వివరించారు. రైతులపై భారం పడకుండా ఎరువులను కేంద్ర ప్రభుత్వం పంపిణీ చేస్తుండన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శివరాజ్ గౌడ్, పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ అమరేందర్ రెడ్డి, జిల్లా ఎస్సీ మోర్చా నాయకుడు మల్లేష్, మండల ఉపాధ్యక్షులు ప్రవీణ్, మండల కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాంబండ చిన్న జాతర టెంకాయల వేలం



**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 05)** కుల్కచర్ల మండల పరిధిలోని బండవెల్కిచర్ల గ్రామ శివారులో ఉన్న ప్రసిద్ధి గాంచిన పుణ్యక్షేత్రం శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి దేవస్థానం నందు శ్రావణమాసం చివరి సోమవారం చిన్న జాతర పురస్కరించుకొని ఇట్టి జాతరలో ఈ నెల16 ఆగస్టు 2024 నుండి 25 ఆగస్టు 2025 వరకు టెంకాయలు అమ్ముకొనుటకు బహిరంగ వేలం పాట నిర్వహించగా ఇట్టి వేలం పాటలో బండవెల్కిచర్ల గ్రామానికి చెందిన రాకొండ బిచ్చయ్య 2,10,000/- (అక్షరాలా రెండు లక్షల పది వేలు) రూపాయలకు దక్కించుకోవడం జరిగిందని పాంబండ దేవాలయ కార్యనిర్వాహణ అధికారి బాల నర్సయ్య, ఆలయ కమిటీ చైర్మన్ కోట్ల మహిపాల్ రెడ్డి తెలిపారు. ఇట్టి వేలం పాట పరిశీలకులుగా కార్య నిర్వహణధికారి శాంత కుమార్ ఆధ్వర్యంలో జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు పాండు శర్మ, దశరథం, దేవాలయం కమిటీ సభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## వృద్దులకి చేతి కర్రలు పంపిణీ



పెద్దెముల్, మేజర్న్యూస్ (ఆగస్టు 05): తాండూరు నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకలను పేద్దెముల్ గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు వృద్దులకు చేతి కర్రలను పంపిణీ చేశారు. వారిలో టి పిసిసి ప్రధాన కార్యదర్శి ధారాసింగ్, డిసిసి ఉపాధ్యక్షులు ఎల్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్, గ్రామ కమిటి అధ్యక్షులు డి వై నర్సిములు,బిసి నాయకులు ఆనందం చారీ, బుద్దారం వెంకటయ్య, పలువురు నాయకులు, వైద్య బృందం,ఎల్ ఎన్ ఆర్ యువసేన, కాంగ్రెస్ ఏ బ్లాక్ అధ్యక్షులు లొంక నర్సిములు సమక్షంలో వృద్దు లకి 20 చేతి కర్రలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో న సిర్, ప్రకాష్ రెడ్డి, ఎల్ ఎన్ ఆర్ యువసేన సభ్యులు రాం రెడ్డి, సంగమేశ్వర్,నాగభూషణం, లొంక రాములు,సురేష్, విజయ్, సచిన్,వెంకట్, దేవ్యా సింగ్,శ్రీను, సంజీవ్,రాములు, వైద్యులు సుభాష్, ఐశ్వర్య,కావ్య, ఫజల్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# అలవికాని హామీలతో కాంగ్రెస్ పార్టీ

▸▸ రేషన్ కార్డుల పంపిణీలో బిఆర్ఎస్,కాంగ్రెస్ నాటకాలు ▸▸ బిజెపి సీనియర్ నాయకులు మాజీ సింగిల్ విండో చైర్మన్ కొలన్ శంకర్ రెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( ఆగస్టు 05):అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అలవి కాని హామీలతో అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేసిందని భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు మాజీ సింగిల్ విండో చైర్మన్ కొలన్ శంకర్ రెడ్డి ఆరోపించారు. మంగళవారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ... భారత రాష్ట్ర సమితి మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు నియోజకవర్గ ప్రజలకు 11,033 రేషన్ కార్డులు పంపిణీ చేసిందని,కాంగ్రెసు పార్టీ అదేవిధంగా రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అవే రేషన్ కార్డులను తిరిగి పంపిణీ చేశారని, ఇవి ఆ రెండు పార్టీలు ఆడుతున్న నాటకం కాదా అని ప్రశ్నించారు...? పేదల సంక్షేమం కాకుండా, రేషన్ కార్డులు పంపిణీ చేసి మా పార్టీకి మైలేజీ ఇవ్వాలని ప్రజలకు వారు అందజేస్తున్న సందేశం ఏమిటి అని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు రేషన్ కార్డులు అందజేస్తామని మహిళలకు తులం బంగారం, మహిళలను కోటీశ్వరులను చేస్తామని హామీలు ఇచ్చి ఆ హామీలు తుంగలో తొక్కారని శంకర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఆ రెండు పార్టీలు ఆడుతున్న డ్రామాను ప్రజలు దృష్టిలో పెట్టుకుని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి పట్టం కట్టాలని శంకర్ రెడ్డి యావత్ తెలంగాణ ప్రజలందరికీ పిలుపునిచ్చారు.

# తల్లి పాలే పిల్లలకు అమృతం సూపర్వైజర్ అరుణ






ఊరుకొండ మేజర్ న్యూస్ (ఆగస్టు 05) తల్లిపాలే పిల్లలకు అమృతం లాంటిదని కల్వకుర్తి ఐసిడిఎస్ సూపర్వైజర్ అరుణ అన్నారు,రెండేళ్ల వరకు బిడ్డలకు అమ్మపాలు పట్టాలన్నారు.తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకొని మంగళవారం ఊరుకొండ మండలం,జగబోయినిపల్లి గ్రామంలో ని అంగన్వాడీ కేంద్రంలో టీచర్ సంతోష ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తల్లిపాల వారోత్సవాల కార్యక్రమానికి హాజరై, గర్భిణీలు, బాలింతలకు వారి కుటుంబ సభ్యులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిపాల విశిష్టతను, ప్రాముఖ్యతను తెలుసుకోవాలని ఆమె సూచించారు. పుట్టిన గంటలోపు శిశువుకు తల్లిపాలు ఇవ్వాలన్నారు, తల్లిపాలు శిశువు ఆరోగ్యం, జీవన రక్షణకు ప్రభావితం చేస్తుందని ఆమె పేర్కొన్నారు, నిమోనియా వంటి వ్యాధులనుంచి రక్షణ కల్పిస్తుంది చెప్పారు, అధిక బరువు, మధుమేహం వంటి సమస్యలను తగ్గిస్తుందని ఆమె వివరించారు, ఆరు నెలల అనంతరం తల్లిపాలతో పాటు అదనపు పోషకాహారం ఇవ్వడం వలన బిడ్డా ఆరోగ్యంగా ఉంటారని స్పష్టం చేశారు, సహజంగా మీ బిడ్డకు ఉపశమనం కలిగించడంతోపాటు, శిశువు బలమైన రోగనిరోధక శక్తిని నిర్మించడంలో సహాయపడుతుందని ఆమె వివరించారు, అదేవిధంగా శిశువు అభివృద్ధికి సరైన మోతాదులో పోషకాలు అందుతాయని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా లక్ష్మమ్మ, గర్భిణీలు, బాలింతలు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్న సబితా ఇంద్రారెడ్డి

బాలాపూర్ మేజర్ న్యూస్(ఆగస్టు 05):పోలీసులు అధికార పార్టీకి ప్రతిపక్ష పార్టీకి సమానంగా వ్యవహరించాలని కేవలం ప్రతిపక్ష పార్టీ వాళ్ళను అరెస్టు చేసి జర్నలిస్టులను కూడ బయటికి గెంటివేసే ప్రయత్నం చేశారని సబితా రెడ్డి అన్నారు. గతంలో మా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఇలాంటి చర్యలను తీవ్రంగా ఖండించే వారిని మీడియా సోదరులను కూడ నెట్టి వేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని సబితా ఇంద్రారెడ్డి ఈ సందర్భంగా ప్రకటించారు. కార్యక్రమాన్ని బహిష్కరించి తాను బయటికి వెళుతున్నట్లు తనతో పాటు వచ్చిన కార్యకర్తలను కూడా బయటకు తీసుకొని వెళుతున్నట్లు, ప్రభుత్వం ఇకనైనా పోలీసులతో పాలన చేయకుండా అధికారులతో పాలన చేయాలని ఆమె కోరారు.



# పేదల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు

## రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న అమరేందర్ రెడ్డి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఆగస్టు 05): పేద ప్రజల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తుందని కంటెస్టెడ్ ఎమ్మెల్యే, టీపీసీసీ కార్యదర్శి యేలిమేటి అమరేందర్ రెడ్డి అన్నారు. ఈ మేరకు మంగళవారం మహేశ్వర నియోజకవర్గం, బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, బాలాపూర్ లోని యేలిమేటి అమరేందర్ రెడ్డి కన్వెన్షన్ హాల్ లో రంగారెడ్డి జిల్లా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డితో సహా యేలిమేటి అమరేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అందిస్తున్న రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పేదలకు అనేక సంక్షేమ పథకాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందించారని, అందులో భాగంగానే కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మహమ్మద్ క్యాప్ మార్ట్ ఆధ్వర్యంలో...

# టీమ్ ఇండియా విజయోత్సవ సంబరాలు

## మహమ్మద్ సిరాజ్ ఫోటోకు స్వీట్లు తినిపించిన అభిమానులు



చార్మినార్, మేజర్ న్యూస్:ది ఓవల్‌లో టీమ్ ఇండియా సాధించిన ఘన విజయం నేపథ్యంలో హైదరాబాద్‌లోని ఓల్డ్ సిటీలో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. పాతబస్తీ మదీనా సర్కిల్‌లోని మొహమ్మద్ క్యాప్ మార్ట్‌లో, క్రికెట్ అభిమానులు భారత జెండాలు చేతబట్టి లికెప్టెన్ శుభ్‌మాన్ గిల్‌లి, లియశస్వి జైస్వాల్‌లి, లిప్రసిద్ధ కృష్ణలి లిరిషబ్ పంత్‌లి వంటి స్టార్ ఆటగాళ్ల ఫోటోలతో బొమ్మలతో ప్రదర్శన నిర్వహించి క్రికెట్ పట్ల తమకున్న అభిమానాని వారు చాటుకొన్నారు. అదే సందర్భంలో హైదరాబాద్ కు గర్వకారణంగా నిలిచి, ఇటీవల డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ గా సత్కరించబడిన మహ్మద్ సిరాజ్ కు కూడా వారు తమ వందనాలు తెలియజేశారు. ఈ సందర్భంగా మహమ్మద్ సిరాజ్ ఫోటోకు ఒక యువ అభిమాని స్వీట్లు తినిపించడం అక్కడి సందర్శకులకు ఆకర్షించింది. ఇలా ఫాస్ట్ బౌలర్ అయినా మహమ్మద్ సిరాజ్ పట్ల స్థానికులు అభిమానులు తమ గాఢమైన ప్రేమను వ్యక్తంచేశారు. హైదరాబాద్ గల్లీస్ నుండి క్రికెట్ వరకు తమ హీరో ప్రయాణాన్ని జరుపుకుంటూ ఓల్డ్ సిటీ వీధుల గుండా జెండాలు ఎగరవేసి నినాదాలు చేశారు.

# సమస్యలు పరిష్కరించిన కార్పొరేటర్ శ్రవణ్‌కు కృతజ్ఞతలు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని మారుతీనగర్ కాలనీలో నెలకున్న సమస్యలను పరిష్కరించినందుకు మంగళవారం కాలనీ వాసులు కార్పొరేటర్ శ్రవణ్ ను శివపురి లోని తన కార్యాలయంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ తమ కాలనీ లోని ప్రభుత్వ స్థలాలను పరిరక్షించి అభివృ ద్ధి చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేసారు.అదే విధంగా కాలనీలో బోరెవెల్స్ రిపేర్, వీధి దీపాల మరమ్మత్తులు, కరెంటు పోల్స్ సమ స్యలను పరిష్కరించారని వారు తెలిపారు. కాలనీలో మంచి నీటి లో ప్రెషర్ సమస్యను పరిష్కరించాలని కోరగా, సంబంధిత జల మండలి అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని కార్పొరేటర్ శ్రవణ్ హామీని చ్చారు. ఈ కార్యక్రమం లో కాలనీ ప్రధాన కార్యదర్శి హరినాథ్ గౌడ్, జైకృష్ణ, ఆనంద్, శ్రవణ్, మహేందర్, బాలక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్‌ను పేదలు సద్వినియోగం చేసుకోవాలి : వెంకటేష్ యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : సీఎం ఆర్ ఎఫ్ పేదలు సద్వినియోగం చేసుకోవాలని మల్కాజిగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ ప్రెసిడెంట్ వెంకటేష్ యాదవ్ సూచించారు. మంగళ వారం మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సహకారంతో గౌతంనగర్ 141 డివిజన్ పరిధిలోని మీర్జాల గూడ వీణాపాణి నగర్ కు చెందిన సాయికిరణ్ కి మంజూరైన సీఎం రిలీ ఫ్ ఫండ్ 60 వేల రూపాయలు చెక్ ను వెంక టేష్ యాదవ్, కాంగ్రెస్ నాయకులతో కలిసి లబ్ధిదారుని కుటుంబీకులకు పంపిణి చేశారు. అనంతరం వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ ...కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని అన్నారు.పేదలకు ఏ కష్టం వచ్చిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఎల్లప్పు డూ అండగా ఉంటారని చెప్పారు. సీఎంఆ ర్ఎఫ్ అనేది ఆర్థిక భరోసా అన్నారు. అనా రోగ్యంతో బాధపడుతున్న పేదలు మెరుగైన వైద్య చికిత్స పొందడానికి ఇది ఉపయోగ పడుతుందని దీనిని వినియోగించు కోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు వైనాల ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామచందర్, పివి సత్యనారాయణ, సనాది శంకర్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



# మెడిసిటీ నర్సింగ్ విద్యార్థులకు వాలీబాల్ పోటీల్లో రాష్ట్ర స్థాయి విజయం



## సంగారెడ్డిలో ట్రోఫీ సాధించి కళాశాలలో ఘన స్వాగతం

**మేడ్చల్,మేజర్ న్యూస్(ఆగస్టు,05):** స్టూడెంట్ నర్సింగ్ అసోసియేషన్, తెలంగాణా రాష్ట్ర స్థాయిలో ప్రతి ఏటా నిర్వహించే వాలీబాల్ పోటీల్లో మెడిసిటీ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విజయం సాధించారు. మహమ్మద్ కైఫ్ నాయకత్వంలో రూపొందిన మెడిసిటీ జట్టు, ఈ నెల 2న సంగారెడ్డి లోని యం.యన్.ఆర్ మెడికల్ కాలేజ్ ఆవరణలో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో విజయం సాధించి ట్రోఫీని అందుకుంది. విజేత జట్టుకు తెలంగాణ నర్సింగ్ కౌన్సిల్ డిప్యూటీ డైరెక్టర్ డా. విద్యుల్లత ట్రోఫీను ప్రదానం చేశారు. అనంతరం, మంగళవారం ఉదయం కళాశాలకు తిరిగివచ్చిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డా. హైమావతి శ్రీరాముల, ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్, కోచ్ జి. శివారెడ్డి నేతృత్వంలో షేర్ మెడికల్ కేర్ ఫౌండేషన్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ శివరామకృష్ణ, డైరెక్టర్ అకడమిక్స్ డా. సి. మల్లికార్జున రెడ్డిని కలసి అభినందనలు పొందారు.

ఈ సందర్భంగా ప్రొఫెసర్ శివరామకృష్ణ మాట్లాడుతూ, "విద్యార్థులు చదువుల పట్ల నిబద్ధతతో పాటు, క్రీడల పట్ల ఆసక్తిని కొనసాగించాలి.

ఆటలు ఆరోగ్యాన్ని మెరుగుపరిచే అనేక అంశాల్లో ఒకటి మాత్రమే కాక, నాయకత్వ లక్షణాలను కూడా పెంపొందిస్తాయి. ఈ స్థాయిలో విజయం సాధించిన విద్యార్థులు భవిష్యత్తులో మరింత ప్రతిభ కనబర్చాలని ఆశిస్తున్నాను" అని అన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

- అదనపు కలెక్టర్ రాధిక గుప్తా
- సింగాయిపల్లి, తూముకుంట గ్రామాల్లో పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్

**షామిర్ పేట మేజర్ న్యూస్(ఆగస్టు, 05):** విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్నదే లక్ష్యంగా పని చేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా తెలిపారు. మంగళవారం ఆమె శామీర్‌పేట మండలంలోని సింగాయిపల్లి, తూముకుంట గ్రామాల్లో పర్యటించి ప్రాథమిక పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటించిన అదనపు కలెక్టర్... "ఆహార పదార్థాలు సమయానికి అందుతున్నాయా? రుచిగా ఉన్నాయా?" అని వివరంగా అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల హాజరు వివరాలు, మెనూను అనుసరించి భోజనం అందుతున్న తీరుపై ఉపాధ్యాయులను ఆరా తీశారు. వంటగదులు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేలా చూడాలని సూచించారు. తరగతి గదులను పరిశీలించి, విద్యార్థులు శ్రద్ధగా చదవాలని, తాము



చిన్నారులతో ముచ్చటిస్తున్న అదనపు కలెక్టర్ రాధికా గుప్తా

నిర్ణయించుకున్న లక్ష్యాలను చేరుకునేలా పాటుపడాలని సూచించారు.

తర్వాత అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించిన రాధిక గుప్తా... చిన్నారులకు ప్రభుత్వంవారిగా అందించే పౌష్టికాహారం, గుడ్లు నిరంతరం అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. పరిసరాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు యధాసమయానికి నిర్వహించాలని స్థానిక సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

## రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు యు. రమేష్ కుమార్

**పెద్దెముల్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 05):** మండల పరిధిలోని మంగళవారం కందనెల్లి గ్రామంలో ఇంటింటికీ బిజెపి కరపత్ర కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు యు రమేష్ కుమార్ పాల్గొని గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి గత 11 సంవత్సరాల నుండి కేంద్రంలో బిజెపి, నరేంద్ర మోడీ ప్రభుత్వం ఏ విధంగా పనిచేస్తుందని ప్రజలను అడుగుతూ తెలుసుకున్నారు. గత ప్రభుత్వాల కంటే నరేంద్ర మోడీ ప్రభుత్వం బాగుందని గ్రామ ప్రజలు తెలియజేసినట్లు తెలిపారు. ఇంటింటి కార్యక్రమంలో రమేష్ కుమార్ గ్రామ ప్రజలకు కేంద్ర ప్రభుత్వ పథకాలన్నీ కూడా సద్వినియోగం చేసుకోవాలని ప్రతి గ్రామానికి కూడా కేంద్ర ప్రభుత్వం నిధులనుండే అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. రాబోవు రోజుల్లో కూడా తెలంగాణలో బిజెపికి ప్రజల నుండి పూర్తి మద్దతు లభిస్తుందని స్థానిక ఎన్నికల్లో కూడా బిజెపి



అభ్యర్థులను గ్రామాలలో ఎన్నుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు దోడ్డ సందీప్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి శివరాజ్, జిల్లా ఎస్సీ మోర్చా నాయకుడు భూమో నరసింహ, నరేష్, సురేష్, నరేందర్ , శ్రీనివాస్, నవీన్, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

# హరీష్ రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌ను వీక్షించిన మాజీ ఎమ్మెల్యేలు ఆనంద్,మహేష్ రెడ్డి...



**వికారాబాద్,మేజర్‌న్యూస్ (ఆగస్టు05):** హైదరాబాద్ లోని తెలంగాణ భవన్‌లో మంగళవారం కాళేశ్వరం ప్రాజెక్టుపై మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ఇచ్చిన పవర్ పాయి ంట్ ప్రజెంటేషన్ ప్రత్యక్ష ప్రసారాన్ని... వికారాబాద్ పట్టణం, ఎన్నెపల్లిలోని బిఆర్ఎస్ భవన్ (జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం)లో వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే లిడాక్టర్ మెతుకు ఆనంద్, పరిగి మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి మరియు వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు & కార్యకర్తలు వీక్షించడం జరిగింది.



# ఘనంగా తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకలు..



యాలాల మేజర్ న్యూన్:(ఆగస్ట 05) ఘనంగా తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఇందిరమ్మ కాలనీ అంగన్వాడీ కేంద్రంలో మాజీ కౌన్సిలర్ వెంకన్న గౌడ్,ప్రగతి పాఠశాలలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జిలాని న్యాయవాది ఆధ్వర్యంలో పండగలా జరుపుకున్నారు విద్యార్థులకు కేక్ కట్ చేసి పండ్లు అంగన్వాడి విద్యార్థులకు పలుకలు బల్పాలు పండ్లు పంపిణీ చేశారు,ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ వెంకన్న గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు న్యాయవాది జిల్లాని మాట్లాడుతూ...ఇలాంటి ఎమ్మెల్యే మన తాండూరు నియోజకవర్గం ఎమ్మెల్యేగా రావడం గెలవడం మన అదృష్టమని అన్నారు. ఎమ్మెల్యే ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు.తక్కువ సమయంలో తాండూర్ ఎంతో అభివృద్ధి చెందిందని ఎమ్మెల్యే సహకారంతో అభివృద్ధి చెందుతుందని వారు అన్నారు.ప్రజలందరూ ఎమ్మెల్యే ప్రభుత్వానికి అండగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఎలమంద కూర్షిడ్ మహిళలు పాల్గొన్నారు.

# మూగ జీవులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఆగస్టు 05):** నోరు లేని మూగ జీవాలకు ఉత్తమమైన వైద్య సేవలు అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్తానిక సమస్తలు) సుదీర్ అన్నారు. మంగళవారం వికారాబాద్ జిల్లా లో పశు సంవర్ధక శాఖ, పశు వైద్య శాలను మరియు పశువుల దవాఖానా ను ఆకస్మికంగా తనిఖి చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... వర్షా కాలం ఉన్నందున నోరు లేని మూగ జీవాలకు డాక్టర్స్ ,సిబ్బంది అందరు అందుబాటులో ఉండి పశువులకు ఉత్తమమైన సేవలు అందించాలని ఆదేశించారు. పశువులకు సంబంధించిన రిజిస్టర్లను చూసి ప్రతి రోజు ఎన్ని పశువులు ఆసుపత్రికి వస్తాయి , సిబ్బంది అందరు అందుబాటులో ఉంటున్నారా, డాక్టర్లు, సిబ్బంది అందరు సమయ పాలన పాటించాలని, ప్రతి రోజు ఆసుపత్రి కి తీసుకువచ్చే పశువులకు సరి అయిన వైద్యం అందించాలని, ఆసుపత్రి పరిసర ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయలక్ష్మి , సిబ్బంది తదితరులు ఉన్నారు.